వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 06, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




# బైబై గణేశా..

- వినాయకుడికి ఘన వీడ్కోలు
- గంగమ్మ ఒడికి చేరిన గణపయ్యలు
- నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు
- వందల సంఖ్యలో తరలివచ్చిన గణనాథుల ప్రతిమలు
- భారీ బందోబస్తు ఏర్పాటు పోలీసులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న వినాయకుడిని భక్తులు శుక్రవారం గోదావరిలో నదిలో నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. మహదేవపూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమ గోదావరికి జిల్లాలోని విగ్రహాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా వినాయక విగ్రహాలు తరలివచ్చాయి. నిమజ్జన ఏర్పాట్లను అధికారులు దగ్గరుండి పరిశీలించారు.జిల్లాలోని పల్లెలు, పట్టణాలు, గల్లీగల్లీకి వినాయక విగ్రహాలకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజాకార్యక్రమాలు, భజన, భక్తిసంకీర్తనల తో పూజించారు.

కాళేశ్వరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

వినాయకుడికి ఇష్టమైన పదార్థాలు, పండ్లు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. అంగరంగ వైభవంగా మంగళ వాయి ద్యాలతో నృత్యాలు, సంహిళలు కోలాటం ప్రదర్శన యువత తీన్మార్ డాన్స్ లతో గణేష్ మహారాజు కు జై...గణపతి బప్పా మోరియా, బైబై గణేష్ అంటూ నినాదాలు పలుకుతూ..గంగమ్మ ఒడికి సాగనంపారు. కాళేశ్వరం అంతర్రాష్ట్ర వంతెన వద్ద ఏర్పాటు చేసిన రెండు క్రేన్లతో విగ్రహాలను స్టాండ్

2 లో..





## కల్వకుంట్ల కుటుంబంలో కాళేశ్వరమే..

# కల్లోలానికి కారణం!

- అక్రమ ఆస్తుల పంపకాల్లో తేడావల్లే పంచాయతీ..!!
- దేవాదుల లేకపోతే జనగామ ఎడారిగా మారేది
- గత ప్రభుత్వం దేవాదులను పట్టించుకోలేదు



16వ పేజీలో...

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కల్వకుంట్ల కుటుంబంలో కల్లోలనికి కాళేశ్వరం ద్వారా సంపాదించిన వేల కోట్లు, ధరణి ద్వారా సంపాదించిన వందల ఎకరాల అక్రమ ఆస్తుల పంపకాల పంచాయతీనే కారణమని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. లింగాలఘనపూర్ మండలం నవాబ్ పేట రిజర్వాయర్ నుండి నీటి విడుదల కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల్ల కిరణ్ కుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ గేట్‌వాల్ ఓపెన్ చేసి నీటిని విడుదల చేసి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి



16వ పేజీలో...



16వ పేజీలో...

# నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయాన్ని కలిగించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ క్రైం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

నేరం చేస్తే కోర్టులో శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ఈ ఏడాది జనవరి నెల నుండి ఆగస్టు మాసం వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అభినందన సభను ఏర్పాటు

# యూరియా కోసం మహిళలు ఒకరిపై ఒకరు దాడి

మహబూబాబాద్ అగ్రికల్చర్, ప్రభాతవార్త: జిల్లాలో గత కొన్ని రోజుల నుండి



5వ పేజీలో...

# పోయి మళ్లీరావయ్య మహాగణపయ్య





**సంగెం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

బద్రపద మాసం శుక్ల పక్షం గడిచిన 27వ తేదిన ప్రారంభమైన వినాయక చవితి రోజు నుండి నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తితో ఆయా మండపాల్లో కొలువు తీరిని విఙ్ఞేశ్వరుడు వేద బ్రాహ్మణోత్తములచే 9 రోజులు పూజలందుకొని భక్తులకు విముక్తిని కలిగించాయి. చిన్నపిల్లల నుండి పెద్దవారు సైతం విఙ్ఞేశ్వరుని మండపాల వద్ద 9 రాత్రులు, భజనలు, భక్తి సంకీర్తనలు గ్రామాల్లోని ప్రజలను ఎంతో కనువిందు చేశాయి. మహిళా భక్తులు మండపాల వద్ద కోలాటాలతో ఎంతో కోలాహలంగా గావిస్తూ భక్తులను మంత్ర ముగ్ధులను చేశాయి. గ్రామ వీదులన్ని విద్యుత్ కాంతులతో విరజిమ్ముతూ గణపయ్య మండపాలన్ని దేవాలయాలుగా విలసిల్లాయి. ఉదయం తెల్లవారు జామునుండే మండపాల వద్ద విఙ్ఞేశ్వరుని సుప్రబాతం వింటూ ఉంటే భక్తుల హృదయ స్పందన ఎంతో విషాలమైనదిగా స్పందిస్తూ బాదాతాత్పర్యంతో ఉన్న మనస్సు వికసించిన పువ్వులా 9 రోజులు విఙ్ఞేశ్వరుని ద్యానంలో మనస్సు నిమగ్నమైపోయినది,

ఈ సారి చంద్రగహణం రావడంతో 9 రాత్రుల వరకే ముగించుకోవాల్సి వస్తుందని భక్తులు ఎంతో బాదపడటం కనిపించింది. సంగెం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వీదివీదిన గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చివరి నిమజ్జనం రోజున గ్రామ వీదుల్లో గణేషుని నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా భక్తి యుక్తులతో భజనలు చేస్తూ ఆయా గ్రామాల చెరువుల్లో మహాగణపతిని గంగమ్మ ఒడిలోకి చేరవేస్తూ మల్లి ఎప్పుడు వస్తావయ్యా మా మండపాల్లోకి ఓ బొజ్జ గణపయ్య,

పోయి మళ్లి రావయ్య మహాగణపయ్య అంటూ కన్నీటి బిందువులతో కళ్లలో తిరుగుతున్న నీటి బిందువులను నిమురుకుంటూ గణపయ్యను సాగనంపారు. నిమజ్జనోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఆయా చెరువుల వద్ద సంగెం ఎస్ఐ ఎల్.నరేష్ తమ సిబ్బందితో అన్ని గ్రామాల్లో పర్యవేక్షించ సాగారు. ఈ యొక్క నిమజ్జన కార్యక్రమాల్లో భక్తులు, మహిళలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొని మహాగణపయ్యను గంగమ్మ ఒడిలోకి సాగనంపారు.

## బై బై గణేషా

**(మొదటి పేజీ తరువాయి..)**

పై నుంచి గజ ఈతగాళ్ల సాయంతో గోదావరి నీటిలోకి వదిలి నిమజ్జనం చేశారు. దీనితో గంగమ్మ ఒడికి తనయుడు శ్రీకారని భక్తజనం ఆనందంలో మునిగారు. అర్ధరాత్రి వరకు నిమజ్ఞనం కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తో పాటు కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహదేవపూర్, కాటారం సిఐలు, కాళేశ్వరం ఎస్సై గన్ రెడ్డి తమాషా రెడ్డి నేత్రుత్వంలో పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్త్ చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తును నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ భక్తులు విగ్రహ ప్రతిమలను పోలీస్ వారి సూచనల మేరకు తరలించి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి





జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో 600 సి.సి కెమెరాలతో నిఘా**

**జిల్లావ్యాప్తంగా 1000 మంది పోలీసు అధికారులు, సిబ్బందిచే పటిష్ట బందోబస్తు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీస్ అధికారులు , సిబ్బందిచే పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, ఆదేవిదంగా గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో 600 సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. జగిత్యాల పట్టణ లో గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గంలు అయన టవర్ సర్కిల్, లడ్డా కాజా, తీన్ ఖని, నిమర్జనం జరిగే చింత కుంట చెరువు ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.... జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరిగే గణేష్ నిమజ్జనోత్స్నవ ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. వినాయక నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది అని నిమజ్జన ప్రాంతాల్లో భారీ క్రేన్ లను ఏర్పాటు చేశామన్నారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సజావుగా సాగేందుకు జిల్లా పరిధిలో 24 శ్రీ 7 పని చేస్తూ భద్రత పరంగా పూర్తి స్థాయిలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. విజిబుల్ పోలిసింగ్ తో పాటు సీసీటీవీల పై దృష్టి సారించామని,ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్థానిక గజ ఈతగాళ్లు ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖ ల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటు న్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పీ,రఘు చందర్, ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్, కరుణాకర్ , రామ్ నర్సింహారెడ్డి, రవి, , మరియు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఎస్. ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బై.. బై ... గణేషా

- పెద్దపల్లిలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు
- గణేశుని దీవెనలతో పెద్దపల్లి ప్రజలు సుఖ సంతోషాలతో విరజిల్లాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:





గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ముగింపులో భాగంగా నిమజ్జన వేడుకలు పెద్దపల్లిలో ఘనంగా జరిగాయి. పురపాలక సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ (ఎల్లమ్మ గుండమ్మ చెరువు)లో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ నిమజ్జనానికి వచ్చిన చెరువు వద్దకు వచ్చిన గణనాథులకు పూజలు చేసి, నిమజ్జనం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తొమ్మిది రోజులగా దీప, ధూప, నైవేద్యాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలందుకొని గంగమ్మ ఒడికి చేరుతున్న సందర్భంగా ప్రజలందరినీ సుఖసంతోషాలతో, పాడి పంటలతో చల్లగా చూడాలని ఆ గణనాథుని వేడుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు చేపట్టారు. అన్ని శాఖలు సమన్వయంగా నిమజ్జన వేడుకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా జరిపించారు. మధ్యాహ్నం నుంచి శోభయాత్రలతో పెద్దపల్లి పట్టణం మారుమోగింది. మధ్యాహ్నం నుంచి మరుసటి రోజు వేకువజాము వరకు గణనాథులను నిమజ్జనం కొనసాగించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు కలవేన మహేందర్, గుజ్జుల కుమార్, కటికనపల్లి రవికుమార్, దొడ్డుపల్లి జగదీష్ తదతరులున్నారు.

## ఆనందోత్సాహాలతో వినాయకుడి నిమజ్జనం

**-భక్తి, శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించిన అధికారులు, సిబ్బంది**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:





వినాయక నవరతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్ర వారం పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని ఆయా శాఖల అధికా రులు, సిబ్బంది వినా యకుడి భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర వైభవంగా నిర్వహిం చారు.సిరిసిల్ల మానేరు తీరంలో నిమ జ్జనం చేశారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ ్ర రాజం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, రాంచందర్, ప్రవీణ్,లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, డీటీసీపీఓ అన్సార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక స్వాగత కార్యక్రమం

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. నవరాత్రుల అనంతరం గణనాధులను నిమజ్జనానికి తరలించే క్రమంలో భూపాలపల్లి పట్టణంలోని స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం రాత్రి ధర్మవాహిని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక స్వాగత కార్యక్రమం ఏర్పాటు



చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నవరాత్రులు పూజలందుకొని వివిధ ప్రాంతాల నుండి వస్తున్న గణనాథుల నిమజ్జన శోభాయాత్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే మెమొంటోలను అందించి, శాలువాలు కప్పి సన్మానం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే , కలెక్టర్ మరియు ఎస్పీ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ప్రజలంతా గణనాధుని ఆశీస్సులతో ఆనందంగా, సౌభాగ్యంతో ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను సన్మానించి, ఉత్సవాల విజయవంతమైన నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

## గణపతి మండపం వద్ద పిల్లలకు పోటీలు నిర్వహించిన పాక.రాజయ్య యూత్ అస్సియేషన్

*కాజీపేట్ మండల్,(ప్రభాత వార్త)*



62 డివిజన్ లో పాక.రాజయ్య యూత్ అస్సియేషన్ శ్రీ ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో రహమత్ నగర లో పెట్టిన శ్రీ గణేశును మండపంలో పిల్లలకు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ఓమ్ ప్రకాష్ దంపతులతో ముఖ్య అతిథులుగా, యం.వీ.రాజు, యం.వీ.సమతరాజు ,చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ కార్పొరేట్, గుంటి కుమార్, జంగా.సులోచన, కొండ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి రోడ్డుపై అంతరాయం కలగకుండా చెట్లను తొలగించిన జి.డబ్ల్యూ.ఎం.సి

*కాజీపేట్ మండల్,(ప్రభాత వార్త)*

జి డబ్ల్యూ ఎం సి పరిధిలోని సోమిడి నుండి టేకులగూడెం గ్రామంలో వినాయక నిమజ్జనానికి వేళ్లే రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను జెసిబి సహాయంతో చెట్లను తొలగించి వాహనాలకు రాకపోకలకు అంతరాయం కలగకుండా 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం హెల్త్ ఆఫీసర్, డాక్టర్, రాజారెడ్డి ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్, గోనెల. రవీందర్, జవాన్, తిప్పవరపు. సునీల్ మున్సిపల్ సిబ్బందితో





## నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు: గుండు..

**సుధారాణి , కలెక్టర్ డా.సత్య శారద !!!**

**చిన్న వడ్డేపల్లి ప్రాంతం లో నిమజ్జన ప్రక్రియను ప్రారంభించిన మేయర్, జిల్లా కలెక్టర్...!!!**

**అన్ని విభాగాలు సమన్వయం తో పనిచేయాలన్న మేయర్.... ..**

*హన్మకొండ బ్యూరో: 05 సెప్టెంబర్.*

నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద లు తెలిపారు. శుక్రవారం వరంగల్ పరిధి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద టెంకాయ సమర్పించి నిమజ్జనాన్ని మేయర్, కలెక్టర్ లు సంయుక్తం గా ప్రారంభించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరిగిందని ఇందుకోసం పది రోజుల ముందుగానే రూ. 1 కోటి 20 లక్షలు కార్పొరేషన్ ద్వారా కేటాయించి వివిధ శాఖల సమన్వయంతో పనిచేసేలా ప్రతి డిపార్ట్మెంటును సమన్వయం చేసుకుంటూ లైటింగ్ ఏర్పాట్లు, సివిల్ పనులు, క్రేన్ల ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి నిమజ్జన ప్రాంతం (పాయింట్)లో కార్పొరేషన్ ద్వారా నోడల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని పూర్తిస్థాయిలో నిమజ్జనం అయ్యే విధంగా వారు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటారని నిమజ్జన ప్రాంతంలో మత్స్యశాఖ ద్వారా గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, ఇరిగేషన్ అధికారులను కూడా అందుబాటులో ఉంచామని కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ లో ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని, పోలీస్ ఇరిగేషన్ మైన్స్ ఫిషరీష్ కార్పొరేషన్ తో సహ అన్ని విభాగాల అధికారుల సమన్వయం తో అత్యంత భక్తి శ్రద్ధలతో పండగ వాతావరణం లో నిమజ్జనం శనివారం మధ్యాహ్నం వరకు జరుగుతుందని సాంప్రదాయం గా చిన్న వడ్డేపల్లి చెరువులోని నిమజ్జనాన్ని ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందని, నిమజ్జనం సందర్భంగా టెంకాయ సమర్పించి ప్రారంభించడం జరిగిందని మేయర్ తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ నగరంలోని ప్రధాన 17 చెరువులలో 6500 విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేయుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చిన్న వడ్డేపల్లి చెరువులోనే 4000 విగ్రహాలు వచ్చే అవకాశాలు ఉన్నందున ఏడు క్రేన్లు ఏర్పాటు చేసి షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని అన్నారు. ఉర్సు గుట్ట చెరువులో వెయ్యి విగ్రహాల వరకు, గురజాల చెరువు నర్సంపేటలో, పర్వతగిరి చెరువుల్లో నిమజ్జనంకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఒక క్రేన్ కి మూడు షిఫ్ట్ లలో 30 మంది ఇరిగేషన్ అధికారులను చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలను స్పెషల్ ఆఫీసర్లను నియమించి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా నిత్యం పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు. ఎక్కువ విగ్రహాలు నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద ఇరిగేషన్ , పారిశుద్ధ్య, మత్స్యశాఖలకు చెందిన సిబ్బంది మూడు షిఫ్ట్ లలో పని చేస్తారన్నారు. 71 గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్ నియంత్ర జరిగేలా శాఖ సహకారంతో చర్యలు తీసుకుంటున్నాను అన్నారు. ఫిషరీస్, ఇరిగేషన్, పోలీసు, రెవెన్యూ , బల్దియా అధికారుల తో పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని శనివారం ఉదయం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశం ఉందని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కమిషనర్ చాహేత్ బాజ్ పాయి మాట్లాడుతూ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో ఏడు క్రేన్లను నిమజ్జనానికి అందుబాటులో ఉంచామని వరంగల్ పరిధికి సంబంధించి సుమారు వెయ్యి విగ్రహాలు నిమజ్జనానికి ఇక్కడికే వస్తాయని అధికారులు సిబ్బందికి షిఫ్టుల వారీగా విధులను కేటాయించడం జరిగిందని రాత్రి వేళలో కూడా నిమజ్జనం జరుగుతుందని కావున అధికారులు కూడా అందుబాటులో ఉంటారని రాత్రి మొత్తం కూడా నిమజ్జనం కొనసాగుతుందని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు సురేష్ జోషి, కావేటి కవిత బస్వరాజు కుమారస్వామి, డి సి పి. షేక్ సలీమా, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏ సి పి శుభం, ఇరిగేషన్ బల్దియా ఈ ఈ లు కిరణ్ భీమ్ రావు ఏం హెచ్ ఓ డా.రాజేష్ ట్రాఫిక్ ఏ సి పి సత్యనారాయణ తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.






## గంగమ్మ ఒడికి గణ నాథుడు

*తరిగొప్పుల, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*

గణేష్ నవరాత్రి ఉత్సవాలను తరిగొప్పుల మండలవ్యాప్తంగా వాడవాడనా



భక్తులు భక్తి శ్రద్ధలతో దూప దీప నైవేద్యాలతో తొమ్మిది రోజులు విశేష పూజలు జరిపి శుక్రవారం నిమజ్జనం నిర్వహించారు. వినాయక నిమజ్జన శోభాయాత్రలో భక్తులు, యువత, పిల్లలు, మహిళలు ఆటపాటలతో, భజనలతో గణపతిని గంగమ్మ ఒడికి చేర్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు, గ్రామపంచాయతీ సిబ్బంది చెరువుల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*



బచన్నపేట మండలం చిన్నరాంచర్ల మొండికుంట స్టేజ్‌వద్ద గల బిషప్ తుమ్మబాల హైస్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం వై.బాలారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎక్సైజ్ టాస్కుఫోర్సు దాడులు : ఎక్సైజ్ ఎస్సై రజితారెడ్డి

### చక్కెర,బెల్లం,పటిక పట్టివేత కేసు నమోదు

*నెల్లికుదురు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో ఎక్సైజ్ టాస్కుఫోర్సు అధ్వర్యంలో దాడులు జరిపి చక్కెర, బెల్లం, పటికను పట్టివేయడంతోపాటు కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ టాస్కుఫోర్సు ఎస్సై రజితారెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ..గురువారం మేచరాజుపల్లి గ్రామంలో ఎక్సైజ్ టాస్కుఫోర్సు అధ్వర్యంలో దాడులు నిర్వహిస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన గొరంట్ల సతీష్‌కు చెందిన గణేష్ కిరాణంలో తనిఖీ నిర్వహించిన క్రమంలో 50 కేజీల బెల్లం, 100కేజీల పంచదార, 4.5 కేజీల పటికను పట్టుకుని స్వాధీనం చేసుకోవడంతోపాటు కిరాణం షాపు నిర్వాహకులు గణేష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్కుఫోర్సు సిబ్బంది పాల్గొన్నారు.






# పత్తిపై దిగుమతి సుంకం తగ్గింపు నోటిఫికేషన్ రద్దు చేయాలి

**-తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్)**

**జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**

కాటారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

కేంద్రం పత్తి దిగుమతి సుంకాన్ని 11% తగ్గిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని శుక్రవారం కాటారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ..ఇప్పటికే మద్దతు ధర కంటే తక్కువ ధరకు దేశ రైతులు అమ్ముతున్నారని, దిగుమతి సుంకం తగ్గిస్తే మరింత ధర తగ్గి పత్తి దేశ రైతుల ఆత్మహత్యలు పెరిగే పరిస్థితి ఉందన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడుతామని పీఎం చెప్పిన మాట బూటకమని, అమెరికా పత్తిని మన దేశంలో అమ్ముకోవడానికి మన దేశ దిగుమతి సుంకం 11% తగ్గించడం వల్ల దేశ పత్తి రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. అలాగే దిగుమతి సుంకం తగ్గించడం వల్ల చేపలు, పాలు కోళ్ల రైతులపై తీవ్ర ప్రభావం పడి నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశవ్యాప్తంగా పత్తి సాగుదారులకు మరణ శాసనంగా తెచ్చిన పత్తి దిగుమతి సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దిగుమతి సుంకం తొలగింపు దేశీయ పత్తి ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందనీ, రైతులు పండించిన పత్తి ధర ఖచ్చితంగా తగ్గుతుందని, రైతులు మరింత బాధ, అప్పులకు గురవుతారని, ప్రధానమంత్రి మోడీ మాటలు మోసపూరితమని ఆరోపించారు. మన దేశ రైతులకు ఇచ్చే అత్యధిక ప్రాధాన్యత ఇదేనా అని ప్రశ్నించారు. గత 11సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం పత్తి రైతులకు సి2+50% స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ధరను ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. 2025 సంవత్సరంలో వ్యవసాయ వ్యయ కమిషన్ ఖరీఫ్ పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం పత్తి ధర క్వింటాకు పదివేల 75 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7,710 మాత్రమే ప్రకటించి క్వింటాకు రూ.2365 నష్టం కలిగిస్తున్నారని అన్నారు. దేశంలో అత్యధికంగా పత్తి పండించే రైతులే ఆత్మహత్యలకు గురవుతున్నారని ఈ క్రమంలో పత్తిపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వల్ల లక్షలాది పత్తి రైతు కుటుంబాల జీవనోపాధి మరింత తగ్గిపోయి ఆత్మహత్యల పరంపర మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో పత్తి సాగు విస్తీర్ణం దాదాపు



120.55 లక్షల హెక్టార్లు ఇది ప్రపంచంలోని మొత్తం పత్తి విస్తీర్ణంలో దాదాపు 36% ఉంటుందని పత్తి విస్తీర్ణం పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద దేశం అని రాష్ట్రాలలో మహారాష్ట్ర పత్తి సాగులో అతిపెద్ద విస్తీర్ణం కలిగి ఉండగా తరువాత గుజరాత్ తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయని పత్తి సాగులో దాదాపు 67% వర్షాధారంపై ఆధారపడి ఉంటుందన్నారు. అందుకని పత్తి రైతులకు గుదిబండగా మారే విదేశీ పత్తిపై 11% సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 2014 ఎన్నికల హామీ ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని పత్తికి క్వింటాలుకు రూ.10,075 ప్రకటించాలని 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అప్పటికీ ప్రభుత్వం దిగి రాకపోతే క్షేత్రస్థాయిలో రైతులను సమీకరించి ఉధృత ఆందోళనలకు మాతోటి కలిసొచ్చే సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమం చేస్తామని కిరణ్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వైభవోపేతంగా చిన్నారుల చిట్టి గణపతి

**-దొబ్బుడు బండిలో గణపయ్య శోభాయాత్ర**

**-చూపరులను ఆకట్టుకున్న బెల్లంకొండ కాలనీ గణపతి**

**-చిన్నారుల భక్తి పారవశ్యంతో సందడిగా మారిన వైనం**

కాటారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల బెల్లంకొండ కాలనీలో చిన్న పిల్లలు గణపతి నవరాత్రులను వైభవోపేతంగా నిర్వహించారు. చిన్న పిల్లలు చందాలు వేసుకొని చిన్న వినాయకున్ని ఒక మండపంలో ఏర్పాటు చేసి తొమ్మిది రోజులు పూజలను చిన్నారులు నిర్వహించారు. నిమజ్జనం వేడుక కార్యక్రమం ఘనంగా చేపట్టడంతో సమీప ప్రజలు, గణపతి భక్తులు, చిన్నారులు ఆనందోత్సాహంతో తులతూగారు. దొబ్బుడు బండిలో బొజ్జ గణపయ్యను ఊరేగింపు చేసి త్రివేణి సంగమ గోదావరి నది కాళేశ్వరంకు తరలించారు. చిన్నారులు భక్తి శ్రద్ధలతో ఇలా చేయడం పట్ల ప్రజలు, గణపతి భక్తులు అభినందించారు.

## గణేష్ నిమజ్జనం సందర్భంగా టీ షర్ట్స్ పంపిణీ

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు నవరామ్ నాయక్**

మహాముత్తారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం, పోచంపల్లిలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాలోత్ నవరామ్ నాయక్ టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాలోత్ నవరామ్ నాయక్ మాట్లాడుతూ..గణనాథుని పూజలు తొమ్మిది రోజులు ఆనందోత్సాహాలతో నిర్వహించిన కమిటీ సభ్యులను కొనియాడారు. ప్రజలందరు వినాయకుని ఆశీర్వాదంతో సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వినాయకుని వేడుకున్నారు. గ్రామస్తులు అందరు ఐకమత్యంతో ఉండాలని, రానున్న రోజుల్లో అన్ని పండుగలు, వేడుకలు ఘనంగా నిర్వహించు కోవాలన్నారు. గణేష్ నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో పురోహితులు బ్రహ్మశ్రీ కాగితపు వెంకటాచార్యులు, తండా యువకులు తదితరులు పాల్గొన్నారు.



## గణపయ్యకు ఘన వీడ్కోలు

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన లేతకరి రాజబాబు**

కాళేశ్వరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో 9 రోజుల పాటు విశేష పూజలందుకున్న గంగపుత్ర కాలనీ వినాయకుని వద్ద లేతకరి రాజబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు కాలనీల వినాయకులను సందర్శించి దర్శించుకున్నారు. ఇప్పలబోరు గణపయ్య వద్ద అన్న ప్రసాద వితరణలో పాల్గొని కాలనీవాసులకు వడ్డన చేశారు. వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఇప్పల బోర్ కమిటీ ఆధ్వర్యంలో లేతకరి రాజబాబు, మాదుగుల పవన్ శర్మ లకు శాలువాతో సన్మానం చేశారు. యూత్ నాయకులు లేతకరి రవి, చెమ్మాల సుధీర్ కుమార్, శనిగరం రంజిత్, నాగుల సంతోష్, బాసాని కృష్ణమూర్తి, మేకల సురేష్, పిట్టల రాకేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యాటక శాఖ వాహనంలో గణనాదుడి శోభయాత్ర

కాళేశ్వరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని హరిత హోటల్‌లో కొలువు దీరిన బుజ్జి గణపయ్యను పర్యాటక వాహనంలో నిమజ్జన శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ముందుగా హరిత హోటల్ మేనేజర్ జక్కం సురేష్ వినాయకుడుకి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిబ్బందితో కలిసి డోలు వాయిద్యాలతో శోభ యాత్రగా వెళ్లి గోదావరి ప్రధాన ఘాట్‌లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సిబ్బంది. గణపతి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ ఫోటో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

కాళేశ్వరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



శ్రీ కాళేశ్వరం-ముక్తీశ్వర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మహాదేవపూర్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బండ రఘోత్తం రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మహాదేవపూర్ మండలంలో ఫోటో ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ..ఈనెల సెప్టెంబర్ 19, 20, 21 తేదీలలో హైదరాబాదులో జరగబోయే ఫోటో ఎక్స్‌పోను ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ హాజరై నూతన టెక్నాలజీ గురించి అవగాహన పొందాలని కోరారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండ రఘోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి కనుకుల శివ, కోశాధికారి ఎల్లంది రాకేష్, కుటుంబ భరోసా ఇంచార్జ్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ చిప్ప జయంత్, టేకుమట్ల మండల అధ్యక్షులు సదానందం, ప్రధాన కార్యదర్శి దేవేందర్, కాటారం మండల అధ్యక్షులు సందీప్, మహాదేవపూర్ మండల అధ్యక్షులు మేకల రాజేష్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల నరసింహస్వామి, గౌరవ అధ్యక్షులు లింగయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు కుమార్, సుధాకర్, రాజు, ప్రవీణ్, రాజశేఖర్, రవి, డీజే రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో వినాయకుడికి వీడ్కోలు

కాళేశ్వరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మిత్ర గణేష్ మండలి, కిట్టి పార్టీ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో వినాయకుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. కాళేశ్వరం బస్టాండ్ నుండి మహిళలు, యువకులు, పిల్లలు, కోలాట, నృత్యాలతో శోభయాత్రతో వెళ్లడం పలువురిని ఆకట్టుకుంది. తొమ్మిది రోజుల పాటు ఘనమైన పూజలందుకున్న గణపయ్యను కోలాట నృత్యాలతో నిమజ్జనానికి సాగనంపడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని కిట్టి పార్టీ మహిళ బృందం సభ్యులు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక జీవోను వెంటనే రద్దు చేయాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక జీవోను వెంటనే రద్దు చేయాలని నల్లవెల్లి మండల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా నల్లవెల్లి గ్రామంలో ఈరోజు రైతులను సమీకరించి నరేంద్ర మోడీ తీసుకొచ్చిన రైతు వ్యతిరేక జీవుల గురించి వివరించారు. నల్లవెల్లి మండల రైతు సంఘం నాయకులు బొడిగ సమ్మయ్య మాట్లాడుతూ మోడీ తీసుకొచ్చిన ఈ జీవో వల్ల కార్పొరేట్ సంస్థలకు జీఎస్టీ తగ్గడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకొని నిలువ చేసుకొని పెట్టుకోవడం వల్ల ఇక్కడి రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర రాక ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్పొరేట్ సంస్థలు పత్తి దిగుమతి చేసుకొని గోదాములలో స్టాక్ పెట్టుకొని మనం పండించిన పత్తిని ఇతర వ్యవసాయ ఉత్పత్తులను



కొనుగోలు చేయడానికి ఈ స్టాక్ ఉన్నదని చెప్పుతూ సరైన ధర పెట్టక రైతును నిండా ముంచే అవకాశం ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో రైతాంగానికి సమస్యలు ఇంకా పెరిగి బతకడమే భారంగా ఉంటుందని ఈ జీవో కాపీలను తగులు పెట్టి నిరసన తెలియజేసినారు రైతే దేశానికి వెన్నెముకాన్ని చెప్పుకుంటూ ఈ మోడీ ప్రభుత్వం రైతు వెన్నుముక విరిచి వేస్తుంది కార్పొరేట్ సంస్థల కొమ్ము కాస్తూ వారి లాభాల కోసం ఊడిగం చేస్తుంది ఇప్పటికే నిరుద్యోగ సమస్య దేశంలో పెరిగి ఆత్మహత్యలు చేసుకుంటూ కనబడుతుంది ఇప్పుడు రైతులను కూడా ఆత్మహత్యలు చేసుకోవడానికి ఉసిగొలుపుతూ తీసుకొచ్చిన ఈ జీవో వల్ల నష్టం జరిగే పరిస్థితి ఉందని అన్నారు జిల్లా రైతు నాయకులు కడియాల వీరాచారి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో మన దేశ ప్రధాని పర్యటిస్తూ కార్పొరేటు సంస్థల లాభాల కోసం పనిచేస్తున్నాను వచ్చే ఎన్నికల్లో వారిచ్చే వేల కోట్ల రూపాయలకు అమ్ముడుపోతూ ఆరుకాలం కష్టపడే రైతుకు తీవ్ర నష్టం కలిగే పరిస్థితిని తీసుకొచ్చాడు ఇప్పుడు గనుక మనము ఐక్యంగా ఎదుర్కోకపోతే రాను రాను మరిన్ని ఇబ్బందులు పడక తప్పదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బూసరామ్మూర్తి బుస సదయ్య, పరిపాటి రవి, భూష రాజన్న, మంద రాజన్న, మంద పెద్ద రాజన్న, అల్లిరాజు, రెడ్డి గోపాల్, పెంతల లింగారెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

చెన్నారావుపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని పదహారుచింతల్‌తండా గ్రామంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ గుగులోతు నందనాయక్, గుగులోతు నర్సు, బోడ స్వామి, గుగులోతు శ్రీను, గుగులోతు భద్రు, మాలోతు కిషన్, మాలోతు నర్సింహా, మాలోతు విజేందర్, గుగులోతు మణి, గుగులోతు పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిళి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి



వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల కార్యదర్శి భూక్య మోహన్‌నాయక్, మైబూసింగ్, భూక్య సుక్యానాయక్, ధన్‌సింగ్, శ్రీను, శంకర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**– బాపునగర్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజేందర్....**

మండలంలోని బాపూనగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటిని ఏర్పాటు చేశారు. శుక్రవారం జరిగిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ పాల్గొన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడిగా బాదావత్ రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జాటోతు బాలు, ప్రధాన కార్యదర్శిగా భూక్య రాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ కార్యకర్తలు ఐక్యంగా ఉండి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలే స్ఫూర్తి

**-ఇంచార్జ్ ప్రిన్సిపల్ నరేంద్రరాజు**

బయ్యారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలు స్ఫూర్తిదాయకమని బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ నరేంద్ర రాజు అన్నారు. శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొని రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకొని ఎందరో ఉపాధ్యాయ వృత్తికి పునరంకితం అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో కె సంతోష్, అధ్యాపకులు కుమారస్వామి, గిరి, సరిత, స్నేహ, సదాశివుడు, భాస్కర్, రాజేష్, బాబులాల్, మనోజ్‌కుమార్, సుస్మిత, రాములు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీదివ్య ఫెర్టిలైజర్స్ షాప్ లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేయాలి

బయ్యారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:

బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో శ్రీదివ్య ఫెర్టిలైజర్ షాప్ యజమాని అక్రమంగా యూరియాను నిల్వచేసి దొడ్డిదారిన అధిక ధరలకు విక్రయించడానికి పూనుకున్న షాప్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి



వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి అధికారులకు ముందుచూపు లేకపోవడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని ఆరోపించారు. గత నెల రోజుల నుండి రైతులకు యూరియా దొరుకడం లేదని తద్వారా రైతులు వేసిన వరి, మొక్కజోన్న, పత్తి పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం యూరియా కొరతను అధిగమించి రైతాంగానికి సరిపడా యూరియాను అందజేయాలని లేనియెడల రైతాంగ ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులు వేసిన పంటలు యూరియా అందక వేసిన పంటలు దెబ్బతిని దిగుబడి రాకపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

# గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

గార్ల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1989-90బ్యాచ్‌లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు శుక్రవారం గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. నాడు చదువుకున్న పాఠశాలలోనే నేడు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తు ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైన శీలంశెట్టి వెంకటేశ్వర్లును తన నివాసంలో శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సొసైటి వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్-భారతి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. విద్య నేర్చుకున్న పాఠశాలలోనే విద్యను బోధించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుండా వెంకటరెడ్డి, వీరన్న, బాలరాజు, అంబయ్య, రమేష్, వీరన్న, శ్రీనివాసరావు, దుర్గా, శ్రీనివాస్, దుర్గాప్రసాద్, పూర్ణ, రామకోటేశ్వరరావు, రవి, సురేష్, నాగరాజు, రమేష్, రాధాకృష్ణ, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంత ఉపాధ్యాయులు గుడి రాంప్రసాద్‌ను మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్-భారతి దంపతులు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, కట్టెబోయిన శ్రీనివాస్‌లు బిఆర్ఎస్ నాయకులతో కలసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.



# రేపు ఖగ్రాస సంపూర్ణ చంద్రగ్రహణం

**-గ్రహణ సమయంలో గర్భిణీలు ఆరు బయటకు వెళ్ళరాదు..**

**-వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలి**

కాళేశ్వరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో రేపు ఖగ్రాస సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అర్చకులు సూచించారు. (స్పర్శకాలం)తో ఆదివారం రాత్రి 9:57 నిమిషాలకు చంద్రగ్రహణం పడుతుందని, సంపూర్ణ చంద్రగ్రహణం పట్టిన సమయం నుండి ముఖ్యంగా గర్భిణి స్త్రీలు, ఆరు బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రహణ సమయంలో గర్భిణీ స్త్రీలు ఆరు బయటకు వెళ్తే చంద్రగ్రహణం నాడు వాతావరణంలో మార్పు చెంది అట్టి ప్రభావం గర్భస్థ శిశువుపై పడే అవకాశాలు మెండుగా ఉంటాయని అర్చకులు తెలిపారు.

**-గ్రహణ సమయంలో ఇవి చేయకూడదు..**

గ్రహణ సమయంలో ప్రజలంతా మంచినీరు సేవించడం మల మూత్ర విసర్జన చేయకపోవడం ఉత్తమమని అన్నారు. గ్రహణ వేదము ప్రారంభమైన తర్వాత ఇంటిలో వండిన వంటలు, నిలువ ఉన్న వస్తువులు ఉన్నట్లయితే వాటిపైన దర్భాలు వేసి చంద్రగ్రహణం అనంతరం ప్రోక్షణ చేసి వాడుకోవడం, ఇంటిలిపాదికి శుభశకునమని తెలిపారు.

**-ఈ రాశుల వారు జాగ్రత్త..**

ఈ గ్రహణం పూర్వభాద్ర నక్షత్రం కుంభరాశిలో సంభవించడం వలన, కుంభరాశి, మేష, వృషభ రాశులలో జన్మించిన వారికి గోచారం అధమంగా ఉండడం వలన ఈ రాశులలో జన్మించినటువంటి వారు, వెండి, రాగి, బంగారం, సూర్య, చంద్ర, రాహు, కేతు బింబములను ప్రతిమలుగా చేసి ఆవు నెయ్యితో కంచు పాత్రలో సూర్యచంద్ర రాహుకేతులను ధ్యానించాలని అర్చకులు తెలిపారు.

**-మోక్షకాలంతో చంద్రగ్రహణం ముగింపు..**

మోక్షకాలంతో సంపూర్ణ చంద్రగ్రహణం సమయం రాత్రి 1:27 ముగుస్తుందని ముగిసిన తర్వాత మంచి నీటితో స్నానాలు ఆచరించాలని అనంతరం దేవుని పటముల వద్ద దైవదర్శనం చేసుకుంటే మహా పుణ్యఫలం దక్కుతుందని అర్చకులు తెలిపారు.

# యూరియా కోసం మహిళలు ఒకరిపై ఒకరు దాడి

మహబూబాబాద్ అగ్రికల్చర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:

జిల్లాలో గత కొన్ని రోజుల నుండి యూరియా దొరుకక రైతులు, మహిళలు రోజుల తరబడి క్యూలైన్లో నిల్చొని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యూరియా దొరుకకపోవడంతో యూరియా సరఫరా కేంద్రాల వద్ద రోజుకొక సంఘటన చోటుచేసుకుంటుంది. శుక్రవారం యూరియా కోసం స్థానిక డీలర్ల వద్ద భారీగా క్యూలైన్లో నిల్చున్న మహిళలు, పురుషులు వేరువేరు లైన్లో నిల్చున్న క్రమంలో మహిళల మద్య ఘర్షణ ఏర్పడి రోడ్డుపైనే ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. చెప్పులతో కిందపడేసి ఒకరి



జుట్టు ఒకరు లాక్కొని తీవ్రంగా దాడి చేసుకున్నారు. యూరియా కొరతతో ఇలాంటి సంఘటనలు మరెన్ని చూడాల్సి వస్తుందోనని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# భావితరాల నిర్మాతలు..ఉపాధ్యాయులు : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,
మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం ఈ గురుపూజోత్సవ వేదికగా నిలిచింది.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థరెడ్డి అధ్యక్షత వహించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంపత్ రావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు భావితరాల నిర్మాతలనీ వారి చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు,సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు.మంచి సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ, "గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో అధిక సంఖ్యలో గిరిజన విద్యార్థులు చదువుతున్నారనీ,ఇక్కడ సేవలందిస్తున్న ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమన్నారు.విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు



శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.అనంతరం ములుగు జిల్లాలో 33 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అతిథుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి ఈ.సూర్య నారాయణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్జం రాజు, కాటం మల్లారెడ్డి, గుళ్లపల్లి సాంబయ్య, మండల విద్యాధికారులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,జిల్లా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బోదెబోయిన.జయరాం.

వెంకటాపురం,ప్రభాతవార్త



విద్యా, బుద్దులు బోధించి , పాఠాల తో పాటు గుణ పాఠాలు నేర్పించి విద్యార్థులను సన్మార్గం లో నడిపించే వారే నిజమైన గురువు అంటారు. అదే వెంకటాపురం మండలంలో ఉపాధ్యాయుడు బి జయరాం భౌతిక శాస్త్ర విభాగంలో విద్యార్థులకు నూతన పద్ధతిలో బోధిస్తూ, సేవా భావం ,క్రమ శిక్షణ నేర్పరి విధానంతో ఎందరో విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు పయనించేలా చేశారు ప్రతి సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక జిల్లా అధికారులు గుర్తించేవారు కానీ ఈసారి జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి అర్హులకు మాత్రమే ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. వెంకటాపురం మండలం కేంద్రం లో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో భౌతిక శాస్త్రం బోధించే జయరాం కి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇతను భౌతిక శాస్త్రం లో ఎంతో ప్రతిభ కలిగిన ఉపాధ్యాయుడిగా పేరు సంపాదించాడు. భౌతిక శాస్త్రం అంటే భయ పడే విద్యార్థులకు ఆయన ఎంతో నేర్పుగా సరళమైన పద్ధతిలో బోధిస్తాడని విద్యార్థులు,పలువురు సైతం జయరాం గురించి మాట్లాడు కున్న సందర్భాలు వున్నాయి. గతంలో ఆలుబాక జిల్లా పరిషత్ పాఠశాల లో కొంత కాలం పని చేసిన సమయం లో కూడా సమయ పాలనా, నిబద్ధత కనపరిచే వారని పూర్వ విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు ఈ సందర్భంగా జయరాం గురించి వార్త ప్రతినిధి తో చెప్పుకొచ్చారు. కఠిన మైన భౌతిక శాస్త్రాన్ని సరళమైన పద్ధతుల్లో విద్యార్థులకు అర్థం అయ్యేలా బోధించడం లో నిష్ణాతుడిగా పేరుగాంచిన బోదెబోయిన జయరాం కి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు రావడం మండల ప్రజలు, విద్యార్థులు ,మేధావులు ఆదివాసీ సంఘాలు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ, ప్రైవేటు బడులకు రేటింగ్

## కొలమానాల ఆధారంగా ఎంపిక

### జాతీయస్థాయిలో ఎంపికైన బడులకు రూ.1 లక్ష ప్రోత్సాహం

### ములుగు జిల్లాలో దరఖాస్తుల ఆహ్వానం పలికిన విద్యాశాఖ

**ములుగు, సెప్టెంబర్ 5 ప్రభాత వార్త :** భారతదేశ వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రతను పెంచేందుకు కేంద్ర విద్యా శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంది. జాతీయ స్థాయికి ఎంపికైన పాఠశాలలకు ఒక లక్ష రూపాయలు ప్రోత్సాహకం ఇవ్వనున్నారు. అందులో భాగంగానే ములుగు జిల్లాలో సైతం విద్యాశాఖ ఆయా పాఠశాలల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈనెల 30వ తారీకు వరకు వారు ఆన్లైన్లో వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఈ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలకు స్టార్ రేటింగ్ విధానాన్ని తీసుకువచ్చింది. గతంలో ఉన్న స్వచ్ఛ విద్యాలయ పురస్కార్కు మార్పులు చేసి ఆ స్థానంలో స్వచ్ఛ విద్యాలయ రేటింగ్ ప్రారంభించింది. మొత్తము ఆరు ప్రధాన కులమణాలకు సంబంధించిన ఒకటి నుంచి ఐదు స్టార్లు కేటాయించనుంది. ఈ ఎంపికలు ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు వర్తింపజేస్తారు. పాఠశాలల హెచ్ఎంలు సెప్టెంబర్ 30 వరకు ఎస్ హెచ్ వి ఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. 60 సూచికల్లో ప్రతి సూచిక కు సంబంధించిన



ఆధారాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది వాటిని పరిశీలకు స్వయంగా పరిశీలించి ఒకటి నుంచి ఐదు వరకు రేటింగ్ ఇస్తారు. దేశంలో 14.75 లక్షల పాఠశాలలు ఉండగా ఉత్తమ రేటింగ్ సాధించిన పాఠశాలలకు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎంపిక చేస్తారు. కొద్ది జిల్లా నుంచి 8 పాఠశాలలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి అందులో గరిష్టంగా 20 పాఠశాలలకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇచ్చి వాటిని జాతీయ స్థాయికి పంపిస్తారు. నిబంధనల ప్రకారం జాతీయ స్థాయికి ఎంపికైన పాఠశాలలకు రూపాయలు ఒక లక్ష బహుమతి అందజేస్తారు. అలాగే ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మూడు రోజులపాటు దేశంలోని ప్రముఖ సంస్థలను సందర్శించే వీలు కల్పించనున్నారు.

# తాగునీరు సరఫరా చేయాలని మల్లూరు గ్రామస్తుల ఆందోళన.

### మల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడి.

**మంగపేట సెప్టెంబర్ 5, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలోని మంచినీటి సరఫరా సక్రమంగా లేదని మల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు . మెట్టు గూడెం, మసీదు వాడలోని ప్రజలు. శుక్రవారం ఆందోళన చేపట్టారు.మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని మెట్టు గూడెం, మసీదు వాడలలో గత రెండు నెలల నుండి మంచినీళ్లు రాకపోవడం వలన గ్రామస్తులు ఆడపడుచులు నిత్యం పనికి పోయేవాళ్లు ఇంట్లో తాగడానికి కూడా నీళ్లు లేక నానా బాధలు పడుతూ విసిగి వేసారి తప్పనిసరి పరిస్థితిలో మల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తమ గోడును అధికారులకు తెలిసే విధంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇకనైనా గ్రామపంచాయతీ సెక్రటరీ ఆ పై స్థాయి అధికారులు దీనిపై దృష్టి సారించి తక్షణమే నీటి సహాయక చర్యలు చేపట్టాలని మల్లూరు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లేనిపక్షంలో ఇంకా ఉధృతంగా ఏటూరు నాగారం బుర్గంపాడు పోయే మెయిన్ రోడ్డు పై ధర్నా కార్యక్రమం చేస్తామని వారు హెచ్చరించారు.






# మేడారం అడవుల్లో దారుణ హత్య

### మృతులు జయశంకర్ భూపాల జిల్లా వాసిగా గుర్తింపు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా మేడారం అడవులలో దారుణ హత్య జరిగిన ఘటన ములుగు జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. మేడారం నుండి తాడ్వాయి వైపు వచ్చే రహదారికి సుమారు 2కి. మీ దూరంలో రోడ్డు నుండి కుడి వైపు 500 మీటర్ల దూరంలో గుట్ట దిగాక కట్టేసి చంపి కాల్చినట్లు పోలీసులకుసమాచారం అందడంతో సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించినట్టు సమాచారం.హత్యకు సంబంధించిన ప్రాథమిక సమాచారం ప్రకారం హత్యకు గురైన వ్యక్తి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 3న కిడ్నాప్ కి గురైనట్టు సమాచారం.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్కు చెందిన మహమ్మద్ బాసిత్ (20) సెప్టెంబర్ 3న తన మిత్రుడు అరుణ్తో కలిసి ద్విచక్ర వాహనం పై కోర్ట్ నుండి వస్తున్నక్రమంలో శాంతి నగర్ జంక్షన్ చర్చి వద్ద మధ్యాహ్నం 1.30 గంటలకు బబ్లు, ప్రశాంత్, కుషాల్ మరి కొంత మంది వ్యక్తులు ఇద్దరి పై దాడి చేసి ఎండి బాసిత్ను కారులో ఎక్కించుకుని కిడ్నాప్ చేశారని మృతుడి తల్లి సభియ భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో కిడ్నాప్ కి గురైన వ్యక్తి మేడారం అడవుల్లో దారుణ హత్యకు గురి కాగా మృత దేహం శుక్రవారం లభ్యమైంది. ఈ హత్యకు దారి తీసిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# హైదరాబాద్ కు తరలిన జిపిఓలు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ములుగు జిల్లాకు సంబంధించి గ్రామ పంచాయతీ పాలన అధికారులు( జిపిఓలు) నియామక పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకునేందుకు శుక్రవారం హైదరాబాద్ కు తరలి వెళ్లారు.హైదరాబాద్ లో నియామక పత్రాలను స్వీకరించేందుకు ములుగు కలెక్టరేట్ కార్యాలయం నుండి జిపిఓల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో జిల్లాకు సంబంధించిన 50 మంది జిపిఓలు హైదరాబాద్ కు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, కలెక్టరేట్ కార్యాలయ పర్యవేక్షకులు శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుడు మహేష్ మృతి బాధాకరం

### మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన

### బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**ములుగు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** ములుగు మండల కేంద్రం మాధవరావు పల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ మృతి చెందడం బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న మహేష్ కు గత ఆరు నెలల నుండి జీతాలు రావడం లేదని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ మృతి తన మనసును కలచివేసిందని ఆయన ఆవేదన చెందారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ బాబు మాట్లాడుతూ మృతుడు మహేష్ కుటుంబానికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# మాస్టర్ ప్లాన్ తొనె మహ జాతర,,,!!

## మాస్టర్ ప్లాన్ లొ బాగం గానె గద్దెల విస్తరణ,,

**ముందుగా అనుకున్నట్లుగా ఆర్కియాలజి రూపకల్పన,,సమ్మక్క సారలమ్మ, పగిడిద్ద రాజు,గోవిందరాజు గద్దెలువరు సక్రమంలొ,, నిధులకు అనుగుణంగా పనులు త్వరలో ,, అంగరంగ వైభవంగా మహజా తర నిర్వహన, కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,ఎస్పీ శబరీష్, పరశీలన,**

**మేడారం ప్రభాతవార్త సెప్టెంబర్ 05** ఆసియాఖండంలొ అతిపెద్దగా జరిగే సమ్మక్క సారలమ్మల పండుగను నూతన ఒరవడిలొ పనులు చేపట్టెందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు కలెక్టర్ దివాకర్ టి ఎస్ అన్నారు. మహజాతరకు శాశ్వతంగా పనులుచేపట్టెందుకు ప్రభుత్వం ముందుగానే,రూ, 150కోట్లను మంజురిచేసి విడుదల చేసిందన్నారు. ఈ క్రమంలొ పనులుచేపట్టెందుకు ముందస్తుగా పరశీలించిన ప్రదేశాలు అనువుగా ఉన్నవొ లేకవాటిలొ మార్పులు, చేర్పులు చేసేందుకు శుక్రవారం మేడారాన్ని సందర్శించారు. మేడారం మహజాతర గతంలొ కంటె వచ్చే ఏడాది నిర్వహించె మహజాతర ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని కలెక్టర్ ,ఎస్పీలు తెలపడం ఎంతొగొప్పవిషయంగా అందరుబావిస్తున్నారు. అన్ని శాఖల అదికారులే ఆలోచనల్లొపడ్డారని అందరు సందేహలను వ్యక్తం చేస్తుండటం వెనుక అంతర్యం ఏమిటని కలెక్టర్ ,ఎస్పీ లు అదేదొ వెల్లించాలని సూచించారు. ..గద్దెలవెనుక చేపట్టెవి పర శీలన,,మహజాతరకు చేపట్టే పనులను దేవాదాయ ఇంజనీరింగు అధికారులు, పూజారులతొ చర్చించారు. గద్దెలవిస్తరణ చర్చించాక ఒక కొలిక్కి తెచ్చారు, గతనెలలొ పూజారులతొ అనుకున్న విధంగానే పనులవిస్తరణ ఉంటుందన్నారు. ఇప్పుడు సారలమ్మ గేటు వెడల్పుచేయడం, దీనివెనుక పూజారులు తెలిపినట్లుగా, భక్తులకు తొక్కిసలాట లేకుండా వెడల్పు చేయాలని ఇంజనీరింగు అదికారులతొ చర్చించారు. ఈవారంలొ ఆర్కియలజి మేడారం వచ్చి పనులకు ప్లాన్ ఇస్తారని సూచించారు, రోడ్డువొడల్పైతె భక్తులకు ఇబ్బందిలేకుండా ఉంటుందన్నారు ఇదిచివరి అవకాశంగా మనం అనుకోవాలన్నారు, ఎండొమెంట్ అదికారులుకూడ



అనుగుణంగానె సరేన్నారు. ..దేవతల గద్దెలు వరుస క్రమంలొ,కొత్తమాస్టర్ ప్లాన్ అమలుతొ పనులు చేపడుతున్నామన్నారు. సమ్మక్క సారలమ్మ గోవిందరాజు, పగిడిద్ద రాజు దేవతల గద్దెల రూపకల్పలనలొ మార్పులు ఉంటాయని సూచించారు ఇందులొబాగామె మాస్టర్ ప్లాన్ లొ గద్దెలు వరుసక్రమంలొ నిర్మిస్తున్నారని తెలిపారు. వచ్చేమహజాతరకు కొత్తగద్దెల నిర్మాణం ఉంటుందన్నారు. ఇప్పుడున్న వాటిని తొలగించి వరుస క్రమంలొ కొత్తప్రణాళిక బద్ధంగా రూపొందంచనున్నట్లు ఆర్కియలజి ఇప్పటికే సందిద్ధంగా ఉన్నట్లుతెలిపారు. గద్దెలప్రాంగణంలొ కొత్తగ నాలుగుపనులు నిర్మిస్తున్నారన్నారు. ఈనెలలోనె పనులకు ముహూర్తం ఉంటుందని తెలిపారు, అన్నిశాఖల అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.ఈకార్యక్రమంలొ ములుగు డి ఎస్పి రవీందర్, పస్రా సి ఐ ,తాడ్వాయి ఎస్సై, ఎండొమెంట్ ఈ వొ వీరస్వామి, ఇంజనీరింగు డి ఈ రమేష్,,ఎండొమెంట్ సిబ్బంది, పుజారులు, పోలీసులు తదితరలు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న లక్ష్మణ్ బాబు.

## విద్యార్థికి పుస్తకాలు అందించి.



**మంగపేట సెప్టెంబర్5, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని కమలాపురంలోని ఎర్రవాగు సమీపంలో నివాసం ఉంటున్న వారి ఇంటిలోకి వరద నీరు రావడంతో ఆ నీటికి యువతి బుక్స్ తడిచిపోతే ఆ సమయంలో ఆ కాలనీకి వెళ్ళిన బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు. అక్కడే తడిసిన పుస్తకాలను అరబెట్టు కుంటున్న వాటిని చూసి ఆమెతో మాట్లాడి ఆమెకు కొత్త పుస్తకాలు పంపిస్తా అని మాట ఇచ్చారు. శుక్రవారం చింతం సింధూకి బీ ఆర్ ఎస్ నాయకులతో లక్ష్మణ్ బాబు పుస్తకాలను వారి ఇంటికి పంపించారు. సింధు గ్రూప్స్ ప్రిపేర్ చదువుకునే బుక్స్ మొత్తం నీటిలో నాని పోగా వరద వచ్చిన తర్వాత వరద ముప్పు బాధితుల సందర్శించిన సమయంలో లక్ష్మణ బాబు తడిసిన పుస్తకాలను చూసి చలించిపోయి ఎంత ఖర్చైనా కూడా చింతం సింధుకు అధైర్య పడదు నేనున్నానని నేను పుస్తకాలు కొనిస్తానని మాట ఇచ్చారు ఆ మాట ప్రకారంగా శుక్రవారం చింతం సింధుకి 9,500 రూపాయల విలువ చేసే బుక్కులను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ వారి ద్వారా కమలాపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందించి ఆ యువతీకి బాసటగా నిలిచిన కాకుల మర్రి లక్ష్మణ్ బాబు పేద ప్రజలు అంటే మక్కువగా నిలిచే లక్ష్మణ్ బాబుకి చింతం రవి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారూ కాకులు మర్రి లక్ష్మణ్ బాబు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నారని ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పార్టీ తాటి కృష్ణయ్య కొమరం ధనలక్ష్మి యూత్ ప్రధాన కార్యదర్శి బాడిషా నాగ రమేష్ పి ఎస్ సి వైస్ చైర్మన్ కాడ బోయిన నరేందర్ సిద్ధంశెట్టి లక్ష్మణరావు చిట్టి మల్ల సమ్మయ్య కుర్బాన్ అలీ మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, పప్పోజు సత్యనారాయణ చారి చీకుర్తి సుధాకర్ యాదండ్ల రాజయ్య యలవర్తి శ్రీనివాస్ రావు మహిళా కమిటీ నాయకురాళ్లు పంపాన పార్వతి, ఘాన్సీ,గుగులోతు తిరుపతి,జెట్టి లక్ష్మి, యూత్ నాయకులు తుక్కాని వంశీ, శ్రీహరి, పార్టీ నాయకులు బత్తుల వెంకన్న, గంగుల శ్రీనివాస్,షోషల్ మీడియా వారియర్ బీస్ సాంబయ్య శ్రీనివాస చారి దంతనపల్లి నరేందర్ మునగాల నరేష్ కర్రీ శ్రీను సంతోష్ మహేష్ కూనారపు చంటి కుమ్మరి చంద్రబాబు, జాడి.బోజారావు, బస పుల్లయ్య, ఎండి. ఖలీల్, ఎండి ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

# ఆది దేవునికి జనం నీరాజనాలు

## గంగమ్మ ఒడిలోకి గణనాథులు కన్నుల పండుగగా శోభాయాత్ర




**ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 5:** మండల కేంద్రంలో గణనాధుల శోభాయాత్ర శుక్రవారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా కొన సాగింది. గణపతి నవరాత్రుల సందర్భంగా పలు ఆలయాలు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం, సాయిబాబా దేవాలయం, శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం ,శివాలయం ,బొడ్రాయి , సేవ యూత్, క్రాస్ రోడ్ నందు మరియు పలు ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక మండపాలలో గణనాథులు కొలువుతీరి తొమ్మిది రోజులపాటు, ధూప దీప నైవేద్యాలతో ,విశేష పూజలు అందుకుని ,శుక్రవారం నాడు అశేష జనవాహిని నడుమ భక్తుల కోలాటాలు, నృత్యాలు, మేళ తాళాల నడుమ పురవీధుల గుండా ,ఆది దేవునికి జనం నీరాజనం పడుతూ ,అత్యంత వైభవంగా శోభాయాత్ర అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా కొనసాగింది. అనంతరం పవిత్ర గోదావరి నది తీరమైన ముళ్లకట్ట బ్రిడ్జి గోదావరి వద్ద అధికారులు ఏర్పాటు చేసిన భారీ క్రేన్ల సహాయంతో గంగమ్మ ఒడిలోకి గణనాధులు చేరారు. నిమజ్జన ఏర్పాట్లను స్థానిక ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పర్యవేక్షించారు .ఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్సై రాజ్ కుమార్, వెంకటాపురం సిఐ మరియు సివిల్ ,సీఆర్పీఎఫ్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలగ కుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ జగదీశ్వర్, వాజేడు ఎంపీడీవో శ్రీకాంత్, వాజేడు తహసీల్దార్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇ ర్సవడ్ల వెంకన్న, బిల్ కలెక్టర్ సర్వ వెంకయ్య, సుధాకర్ గ్రామపంచాయతీ సిబ్బంది, గజ ఈతగాళ్లు తదితరులు పాల్గొన్నారు.



# ఏటూర్‌నాగారం వార్త

# మండలంలో పెద్దపులి సంచారం

## పాదముద్రలను గుర్తించిన అటవీ అధికారులు



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని సింగరకుంటపల్లి, పాపయ్య పల్లి గ్రామ శివారు ప్రాంతాల్లో పెద్దపులి సంచరించింది. సింగర కుంటపల్లి పంట పొలాల నుంచి పాపయ్యపల్లి గ్రామం హనుమాన్ గడ్డ పంట పొలాలు, వానగుట్ట వరకు పెద్దపులి పాదముద్రలు కలకలం రేపుతోంది. దీంతో గ్రామస్తులు, పంట పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో గ్రామస్తులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. ఈ పాదముద్రలను గమనించిన రైతులు వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వగా, ములుగు ఎస్ఆర్వో డోలి శంకర్ నేతృత్వంలో అటవీశాఖ సిబ్బంది అడుగులను పరిశీలించి మగపులిగా నిర్ధారించారు. ఈ నేపథ్యంలో సింగరకుంటపల్లి, నర్సాపూర్, కేశవపూర్, పాపయ్యపల్లి, ఇంచెంచెర్వుపల్లి, రాజేశ్వరావుపల్లి గ్రామాల ప్రజలను అటవీ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. పెద్దపులి అక్కడి నుంచి మళ్లీ వానగుట్ట నుండి బుద్దారం కొంగలమారి గుట్టవైపు లేదా వానగుట్టను దాటి గుర్రంపేట, మల్లయ్యపల్లి అడవులకు చేరుకుని మేడారం వైపుకు వేళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి చీకటి పడిన తరువాత పంట పొలాలకు వెళ్లవద్దని, పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెద్దపులి సంచారంపై ట్రాక్ కెమెరాలను ఏర్పాటు చేసి కదలికలను పరిశీలిస్తున్నారు.

# 7న రామప్ప దేవాలయం మూసివేత

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**



భాద్రపద శుద్ధ పూర్ణిమ ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతున్నందున మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు పూజల అనంతరం మూసి వేయనున్నట్లు కార్యనిర్వాణాధికారి బిళ్ళ శ్రీనివాస్ తెలిపారు. గ్రహణమోక్షానంతరం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ చేసి సోమవారం ఉదయం 6 గంటలకు భక్తులకు సర్వదర్శనం, స్వామి వారి దర్శనానికి అనుమతించబడునని, కావున భక్తులు సహకరించగలరని వారు కోరారు.

# ఏటూర్ నాగారంలో భూక్య జంపన్న ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



**ములుగు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 8న ఎటురు నాగారంలో భూక్య జంపన్న ఆధ్వర్యంలో20 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందనీ భూక్య జంపన్న తెలిపారు. ఉపాధి లేక, ఉద్యోగ అవకాశాలు లేక నేటి యువతి యువకులు అనేక సమస్యల తో బాధపడుతున్నారని తెలిపారు. ఈ ప్రభావం రాబోయే తరం మీద పడకుండా ఉండాలంటే నేటి యువత ఇలాంటి సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ కుటుంబానికి అండగా నిలబడగలరని భూక్య జంపన్న అన్నారు.ముఖ్య అతిథిగా బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వస్తున్నారనీ తెలిపారు.ప్లేస్మెంట్ హన్మకొండ మరియు హైదరాబాద్ పట్టణాలలో కల్పించబడును.ఏటూరునాగారం మండల కేంద్రం యందు వై జంక్షన్ సమీపంలో ఉన్న బిఆర్ ఫంక్షన్ హాల్ లోఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించ బడును.

# సమాజ మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులు

## రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్

ప్రభాతవార్త సుబేదారి:

సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో పూర్వ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకుని గురు పూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఈవో వాసంతి, తదితరులు పూలమాలలు వేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ విద్య ఇచ్చిన గొప్ప అవకాశం తోనే ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులే తనను ప్రభావితం చేశారని అన్నారు. పాఠశాల నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు తన ఉపాధ్యాయులు, అధ్యాపకుల బోధనలతో తీర్చిదిద్దడం వల్లనే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. జిల్లాలో 1,45,294 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండడం చాలా గొప్ప విషయం.. అభినందనీయమని అన్నారు. కొన్ని జిల్లాల్లో చదువుకునే వారి సంఖ్య తక్కువ శాతం ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడానికి గల కారణాలను గతంలో పరిశీలించిన అనంతరం జిల్లాలో దాదాపు 22 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులకు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ డిజిటల్ విద్యా బోధన విధానం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కొన్ని గ్రామాలలో వివిధ కారణాల వల్ల ఉపాధ్యాయుల సంఖ్య ఉన్నప్పటికీ విద్యార్థులు లేరని అన్నారు. శాసనమండలి సమావేశాలలో ఒకరోజు విద్య పైనే సమావేశం పెట్టామని, ఆ సమావేశంలో ముఖ్యమంత్రి సహా పాల్గొన్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. విద్యారంగంలో మనం చేయాల్సిన కృషి ఇంకా ఎంతో ఉందన్నారు. సమాజం పట్ల ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమాజ లక్ష్యాలను



చేరుకునే విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపడాలన్నారు. అభ్యసన పద్ధతులను ఉపాధ్యాయులు మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థమైనరీతిలో ఉపాధ్యాయులు బోధించాలన్నారు. స్ఫూర్తిగా నిలిచే ఉపాధ్యాయుల కథనాలను చదివి అదే నమూనాలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధనను అందించాలని కోరుకుంటామని అన్నారు. ఎంతోమంది ఉపాధ్యాయులు తమ ప్రభుత్వ పాఠశాలలకు సదుపాయాలు, విద్యార్థులకు సహాయం చేస్తుండడం చూస్తుంటామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గ నిర్దేశకుడిగా, సలహాదారుగా వ్యవహరించాలని కోరారు. విద్యారంగానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు విజయవంతంగా అమలు కావాలన్నారు. జిల్లాలో సైన్స్ ఫెయిర్ బాగా జరుగుతున్నాయని, గతంలో మాదిరిగానే సృజనోత్సవం కార్యక్రమాలను తిరిగి ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన నిర్వహించాలని సూచించారు. సృజనోత్సవం కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి దోహదపడుతుందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిచిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జీవితంలో అనుకున్న లక్ష్యం సాధించడానికి, ఎదగడానికి విద్యనే సహాయపడుతుందని అన్నారు. దేశానికి ఐఏఎస్, ఐపీఎస్, అధికారులు, వివిధ రంగాల వారిని అందించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులు ఒక్క విద్యారంగంలోనే కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. తన దృష్టిలో ప్రతి టీచర్ బెస్ట్ యేనని, ఆర్డినరీ టీచర్ అంటూ ఎవరు ఉండరని అన్నారు. తాను వచ్చినప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను చూస్తున్నానని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత ప్రతిభను గుర్తించి వారిని ముందుకు నడిపేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. విలువలు కలిగిన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక దేశం అభివృద్ధి చెందటం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏదైతే బోధిస్తారో అది గుర్తుండి పోతుందన్నారు. ప్రతి టీచర్ ఏదో ఒక విషయంలో గొప్పగా ఉంటారని అందుకే ప్రతి టీచర్ ఉత్తములేనని పేర్కొన్నారు. సమాజం బాగుపడాలంటే అది ఉపాధ్యాయుల కృషితోనే సాధ్యమని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతి మాట్లాడుతూ పాఠశాల విద్యలో హనుమకొండ జిల్లా ముందుందని అన్నారు. జిల్లాలో 873 పాఠశాలలు ఉన్నాయని, ఒక లక్షకు పైగా విద్యార్థులు అభ్యసిస్తున్నారని తెలిపారు. విలువలతో కూడిన భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యారంగంలో దేశంలోనే జిల్లాకు మంచి స్థానంలో నిలబెట్టే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో 45 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించామని, 500 వరకు ప్రవేశాలు జరిగాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రవేశాలు పెరగనున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల పురోగతికి జిల్లా కలెక్టర్ అందిస్తున్నారని అన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అనుకున్న వాటికంటే ఎక్కువ అడ్మిషన్స్ రావడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రగతి వివరాల నివేదికను వివరించారు. సమావేశం అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 55 మంది ఉపాధ్యాయులను డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , డీఈఓ వాసంతి శాలువాలు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని తెలియజేస్తూ పలువురు ఉపాధ్యాయులు స్ఫూర్తి గీతాలను ఆలపించారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ విద్యార్థినులు చేసిన స్వాగతం నృత్యం ఆకట్టుకుంది. ఈ సమావేశంలో మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానసరాంప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, పాఠశాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## జిల్లా గ్రంథాలయ కేంద్రంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

ప్రభాతవార్త సుబేదారి:



శుక్రవారం రోజు ఉదయం హనుమకొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణ గారి 137వ జయంతి పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ గారుఅనంతరం చైర్మన్ గారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ గారు 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు. అతను గతంలో 1952 నుండి 1962 వరకు భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేశాడు. అతను 1949 నుండి 1952 వరకు సోవియట్ యూనియన్‌లో భారతదేశానికి రెండవ రాయబారిగా ఉన్నాడు. అతను 1939 నుండి 1948 వరకు బనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి నాల్గవ వైస్‌ఛాన్సలర్‌గా, 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెండవ వైస్‌ఛాన్సలర్‌గా కూడా ఉన్నాడు. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయం ప్రధానులకు మార్గనిర్దేశం చేశాడు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ నెక్కొండ కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సృజన్ కాంత్, గ్రంథ పాఠకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సబ్ జూనియర్ సెలక్షన్

ప్రభాతవార్త సుబేదారి:



ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు మరియు క్రీడాభిమానులకు తెలియజేయునది ఏమనగా 44వ సబ్ జూనియర్ బాలబాలికలకు ఎంపిక ప్రక్రియను తేదీ 7 /9/2025 రోజున జేఎన్ఎస్ గ్రౌండ్స్ నందు నిర్వహించబడును ఇట్టి ఉమ్మడి వరంగల్ జిల్లా సబ్ జూనియర్ జట్ల తేదీ 13/ 9 /2025 నుండి 14 /9 /2025 వరకు జనగామ జిల్లా కూనూరు గ్రామం నందు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించబడును ఇట్టి టోర్నమెంట్ యందు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తేదీ 25/ 9 /2025 నుండి 29/ 9 /2025 వరకు మద్రాసులోని దిండిగల్ యందు జరుగు జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనగలరు కావున ఆసక్తి కలిగిన క్రీడాకారులు 7/ 9 /2025 రోజున తమ తమ ఆధార్ కార్డ్స్ తో ఉదయం 9 గంటలకు ప్రధాన కార్యదర్శి శ్రీ బేరే వీరన్న కి రిపోర్ట్ చేయవలసిందిగా ఓ ప్రకటనలో తెలియజేశారు

# వినాయక నిమజ్జనంలో స్వయంగా పాల్గొన్న ఏసిపి

హసన్ పర్తి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండల కేంద్రంలోని పెద్ద చెరువులో శుక్రవారం వినాయక నిమజ్జనం కార్యక్రమంలో . కాజీపేట ఏసిపి పెంగిలి ప్రశాంత్ రెడ్డి స్థానిక సిఐ వట్టే చేరాలితో కలసి స్వయంగా పెద్ద చెరువు లోనికి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్డీవో రమేష్ రాథోడ్ పాల్గొని నిమజ్జన కార్యక్రమాలను పర్యవేక్షించాడు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి జరగకుండా మున్సిపాలిటీ సిబ్బందిని, స్థానిక ముదిరాజ్ కులస్తుల గజ ఈతగాలను, పోలీసు సిబ్బందిని



అందుబాటులో ఉంచారు. స్థానిక గణనాథుని నిమజ్జన నిర్వాహకులు సాధ్యమైనంత త్వరగా నిమర్జనం కార్యక్రమాలను ముగించుకోవాలని ఆయన సూచించాడు. డీజే లను అనుమతించకపోవడంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతం గా జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నాడు. స్థానిక తహసిల్దార్ చల్ల ప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ రహీం తదితరులు

# నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయాన్ని కలిగించాలి

**వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ క్రైం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

నేరం చేస్తే కోర్టులో శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ఈ ఏడాది జనవరి నెల నుండి ఆగస్టు మాసం వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అభినందన సభను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని నిందితులకు కోర్టులో శిక్షలు పడటంలో కృషి చేసిన పోలీస్ సిబ్బంది పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అధికారులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గతంలో లేని విధంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడిన శాతం పెరిగిందని అన్నారు. కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది జరిగిన ట్రయల్ కేసుల్లో మొత్తం 16 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయని ఇందులో 6 హత్య కేసులు, ఐదుగురికి యావజ్జీవ కారాగార శిక్ష, ఒకరికి పది సంవత్సరాల జైలు శిక్ష, నాలుగు అత్యాచారం కేసుల్లో రెండు జీవితఖైదు, మరో రెండు ఇరువై సంవత్సరాల జైలు విధించిన్నట్లు తెలిపారు. ఎస్టీ, ఎస్సీ మానభంగం కేసులో ఏడు సంవత్సరాలు, చోరీ ఇతర కేసులకు సంబంధించి ఐదు కేసుల్లో మూడు సంవత్సరాల చొప్పున జైలు విధించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి రవి, వరంగల్ ప్రాసిక్యూషన్ ఆఫ్ జాయింట్ డిప్యూటీ డైరెక్టర్ రాములు, సంగారెడ్డి జిల్లా ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ, సిసిఆర్బి ఏసిపి డేవిడ్ రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సంతోష్, శ్రీనివాస్, వాసుదేవ రెడ్డి, పావని, రాజమల్లా రెడ్డి, దుర్గాబాయి, భరోసా కేంద్రం న్యాయధికారి నీరజ, ఇన్స్పెక్టర్లు శ్రీధర్, ముస్కా శ్రీనివాస్, రవికుమార్, కరుణాకర్, పుల్యాల కిషన్, ఎస్.ఐ నర్సింహరావుతో పాటు సిసిఆర్బి సిబ్బంది, కోర్టు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హోంగార్డ్సు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## ఎల్కతుర్తిలో ఘనంగా గణపతి నిమర్జనాలు

**ప్రభాతవార్త ఎల్కతుర్తి**



మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసుకున్న గణపతి ఉత్సవాల సందర్బంగా శుక్రవారం రోజున ఉత్సవాల ముగుస్తున్న సందర్బంగా గ్రామాలలో యువకులు ఘనంగా నిమజ్జనాలను ఏర్పాటు చేసుకున్నారు ఈ సందర్బంగా నిమజ్జనాల కమిటీ నాయకులు మాట్లాడుతూ శుక్రవారం ఏర్పాటు చేసుకోవడం ఆనందయకమని నిమజ్జనాల దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవ్వవ నిమాలను దృష్టిలో ఉంచుకొని అవాంఛ నిమాలని దృష్టిలో ఉంచుకొని ఉండాలని స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలియజేసినప్ప టికీ వారి ఆదేశాల మేరకు నిమజ్జనాలను సరైన పద్దతిలో ఏర్పాటు చేసుకుంటున్నామని వారు అన్నారు అదేవిధంగా మండలంలోని గోపాల్పూర్ దామెర సూరారం పెంచికలపేట తదితర గ్రామాలలో నిమజ్జనాలను యువకులు ఏర్పాటు చేశారు దామెర గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసుకున్న నిమజ్జనాలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడం ఆనందదాయక మని ఈ సందర్బంగా అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర రెడ్డి కమిటీ అధ్యక్షులు లచ్చిరెడ్డి తో పాటు గ్రామ అధ్యక్షులు రామ్ సింగ్ డైరెక్టర్లు మంతుర్తి రాజయ్య.. చింటూ యాదవ్ మైపాల్ రెడ్డి అల్లపు శ్రీకాంత్ నాయకులు కడారి రాజేందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉప అధ్యక్షులు సుధీర్ తో పాటు గొర్రె కుమార్ కుక్కల రాజు బిజెపి పార్టీ నాయకులు మతూర్తి శ్రీకాంత్ యాదవ్ శ్యాంసింగ్ రగోతం రెడ్డి పాల్గొన్నారు...

## వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ కౌంటర్‌కు సీఎం అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :**



ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా హైదరాబాదులోని శిల్పకళా వేదికలో ఏర్పాటుచేసిన కాకతీయ విశ్వవిద్యాలయ ఎగ్జిబిషన్ కౌంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి విశ్వవిద్యాలయ అభివృద్ధిని అభినందించారు. గోల్డెన్ జూబ్లీలోకి అడుగుడుతున్న విశ్వవిద్యాలయానికి, గుడ్ విషెస్ తెలియజేశారు. ఇటీవల కేయూలో విజయవంతముగా పూర్తిచేసిన తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ నిర్వాహణను అభినందించారు. విశ్వవిద్యాలయ సెరికల్చర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వేస్ట్ టు వెల్త్ గురించి తెలుసుకున్నారు. సెరికల్చర్ విభాగ అధ్యాపకురాలు డాక్టర్ సుజాతను కొన్ని సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు, వైస్ చాన్సులర్ ఆచార్య కే.ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రన్ సూచనల మేరకు ఈ ఎగ్జిబిషన్ కౌంటర్ నిర్వాహణను డాక్టర్ కే.సుజాత, రాము బన్సూర్కర్, సిహెచ్ ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షించారు. వారిని పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పరిశోధకులు అభినందించారు.

## ఘనంగా యూనివర్సిటీ మహిళా కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 5 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ మహిళా కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.ఎస్.ఎల్. సౌజన్య మాట్లాడుతూ గురువుల దినోత్సవం ప్రఖ్యాత ఉపాధ్యాయుడు, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారకార్థం జరుపుకుంటామని గుర్తుచేశారు. నిజమైన గురువు పుస్తకంలోని పాఠాలు మాత్రమే చెప్పడు, ఆయన మేధస్సును మేల్కొలుపుతాడని, మనస్సాక్షిని పదును పెడతాడని, న్యాయమైన సమాజాన్ని నిలబెట్టే విలువలను పెంపొందిస్తాడని ఆమె పేర్కొన్నారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వారసత్వాన్ని కూడా స్మరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే.కవిత, కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు అందుకుంటున్న ఆచార్య ప్రసాద్

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 5 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ విభాగ ఆచార్యులు ఆచార్య ఎన్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉత్తమ అధ్యాపకులు అవార్డును హైదరాబాదులో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కేయూ విసి ఆచార్య ప్రతాపరెడ్డి ప్రభుత్వ అధికారులు ఉన్నారు. ఆచార్య ప్రసాద్‌ను కేయూ విసి, రిజిస్ట్రార్, ఆచార్య వి.రామచంద్ర అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## డా.చిర్ర రాజుకు విద్యారత్న అవార్డు ప్రధానం

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 5 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయం కేయూ పాలకమండలి సభ్యులు తెలుగు విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ డా.చిర్రరాజు గౌడ్ 2025 సంవత్సరానికి విద్యారత్న పురస్కార అవార్డు కి ఎస్ఆర్ఎఫ్ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఎంపిక చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం సెమినార్‌హాల్‌లో విశ్రాంత ఐఏఎస్ జయప్రకాష్ నారాయణ చేతులమీదుగా డాక్టర్ చిర్రరాజు గౌడ్‌కు అవార్డును ప్రధానం చేశారు. డాక్టర్ చిర్రరాజును ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ అమరేష్, ఎస్ఆర్ఎఫ్ ఫౌండర్ అడ్వైజర్ మోటి చిరంజీవి, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## ఆచార్య దినేష్ కుమార్‌ను సత్కరించిన పరిశోధకులు

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 5 ప్రభాతవార్త :**



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించు కొని కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగ విశ్రాంతి ఆచార్యులు చింతకాయల దినేష్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరిశోధకులు కత్తెరపల్లి దామోదర్, డా.జెట్టి రాజేందర్, అంకిల శంకర్, నూనె చందు, రజిత తదితరులు ఉన్నారు.

## ఉండ్రాళ్ల గణపయ్యకు వీడుకోలు

### వరంగల్ నగరంలో కోలాహలంగా గణేష్ నిమజ్జనం

**వరంగల్ క్రైం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

గణపతి నవరాత్రులు పూజలు అందుకుని నిమజ్జనం సందర్బంగా వరంగల్ మహానగరంలో గణేష్ శోభాయాత్రలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. డప్పు చప్పులు కోలాట నృత్యాలతో నగర వీధులు హోరెత్తి పోయాయి. మండపల్లోనే కాకుండా వ్యక్తిగతంగా ఇండ్లల్లో అపార్ట్మెంట్ కాలనీల్లో ఘనంగా నవరాత్రులు నిర్వహించారు. ఈ సందర్బంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్ పెరుకవాడలో సీనియర్ రాజకీయ నాయకులు సామాజిక వేత్త వద్దె కోటేశ్వరరావు ఇంటి ప్రాంగణంలో తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటి సభ్యులతో పాటు కాలనీవాసులతో గణపతి నిమజ్జనం చేశారు. ఈ నవరాత్రుల ఉత్సవాల్లో వద్దె శ్రీమాన్, దొరం ఆనంద్, వద్దె కళావతి, తానం శ్రీను, కొప్పుల క్రాంతి, సోంపు, రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## నవాబ్‌పేట సంతను సందర్శించిన ఫిలిప్పైన్స్ దేశస్థులు

### - పశువుల నిర్వహణ తీరు పరిశీలన

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలంలోని నవాబ్‌పేట గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల నిర్వహణ తీరును పరిశీలించేందుకు పిలిపెన్స్‌దేశానికి చెందిన డాక్టర్ ఫ్రాన్సిస్, డాక్టర్ లోవేల్



లు శుక్రవారం జనగామ జిల్లా అధికారులతో కలిసి పశువుల సంతను సందర్శించారు. బ్యూరో ఆఫ్ ఎనిమల్ ఇండస్ట్రీ (బి.ఏ.ఐ.) ఆధ్వర్యంలో విదేశీ డాక్టర్లు పశువులు సంతను సందర్శించి నిర్వహిస్తున్న లావాదేవీలు పశువైద్య ప్రజారోగ్య వ్యవస్థలను గురించి జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక పశువు వ్యాధుల నియంత్రణ యాజమాన్య పద్ధతులు పశురవాణాకు సంబంధించిన విధివిధానాలను, అందుకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలుసుకొని సంతృప్తి చెందారు. ఈ పర్యటనలో ఆపేడా ఈజిఎం భారత దేశ పస్మాంస ఎగుమతి దారుల అధ్యక్షులు అఫ్జల్ అజీజ్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ రావు, డాక్టర్ దేవేందర్, డాక్టర్ భగవాన్‌రెడ్డి, డాక్టర్ సాయికార్తీక్, అలన పశువైద్యశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వనిత టీస్టాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

లింగాలఘనపూర్ మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం కూడలిలో ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్‌ను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వనిత టీ స్టాల్ ప్రారంభించి టీ స్టాల్ నిర్వహకులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభినందించారు. అందరికి రుచికరమైన టీ



అందించి ప్రజల మన్ననలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పని చేస్తోందని తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా డ్వాక్రా సంఘాలకు బ్యాంక్ లింకేజి, వడ్డీ లేని రుణాలు అందించడం, మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ ప్లాంట్లు, పౌల్ట్రీ, డైరీ ఫామ్ లు, రైస్ మిల్లులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, డీఆర్ డివో, తహసీల్దార్, ఎంపీడివో, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏరియా ఆస్పత్రిలో మహా రక్తదాన శిబిరం

జనగామ టౌన్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :

టీఎస్ మేసా, హంసాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మిలాద్‌ఉన్ నబి మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా జనగామ ఏరియా హాస్పిటల్‌లో మహారక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని,



రక్తదానం చేయడం వల్ల ఎందరో ప్రాణాలు కాపాడిన వాళ్ళం అవుతామని రక్తదానం శిబిరం నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అలాగే జనగామప్రాంత ప్రజలకు మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలియజేశారు. హమ్ సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా శుక్రవారం రక్తదాన శిబిరంలో కులమతాలకు అతీతంగా పాల్గొని రక్తదానం చేయడం ఆదర్శప్రాయమని, ఇది ఒక గంగా జమున తహజీబ్ అని ఈరక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతీఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రక్తదాన శిబిరం నిర్వహించామని, రాబోయే రోజుల్లో కూడా ఇలాగే కొనసాగిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో టిఎస్ మేసా జిల్లా అధ్యక్షులు అంకుషావలి, హంసాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్‌పాషా, తహసీన్ ఇస్మాయిల్, అజారుద్దీన్. మల్లిగారిరాజు. గౌస్‌భాయ్, జాంగిర్, హర్షత్ రహమాన్, ఖదీర్, అలీమ్. జాంగిర్, అలిమ్, సయ్యద్ రిజ్వాన్, సాజిద్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న మిరియాల రమేష్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈనెల 5న గురు పూజోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీగా పనిచేసి ఆగస్టు 31వ తేదీన పదవీ విరమణ పొందిన మిరియాల రమేష్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా, డైరెక్టర్ నికోలస్, శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. మూడు దశాబ్దాలకుపైగా తన ఉత్తమ విద్యాబోధనతో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దునందుకు తను ఏర్పాటు శాలలో పనిచేసిన ఆపాఠశాలలోని మౌలిక వసతుల అభివృద్ధికి దాతలను ప్రోత్సహిస్తూ నిధులను సమకూర్చినందుకు గాను రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈరోజు శిల్పకళా వేదికలో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొల్లం మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, మండలఅధ్యక్షులు బొగ్గారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిఎండి. జలీల్, రాష్ట్ర బాధ్యులు కేశవరెడ్డి, షఫీఅహ్మాద్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు



జనగామ వార్త

## ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

బచ్చన్నపేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :

పేద, మధ్యతరగతి ప్రజలు వాడే వస్తువులపై జిఎస్టి భారాన్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండలశాఖ బిజెపి అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాటా



్లడుతూ పేదవిద్యార్థులు వాడేపెన్సిల్లు, పెన్నులు, పుస్తకాలు అదేవిధంగా, పీఎం ఆవాస్ యోజన పథకంద్వారా పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లకు వాడుతున్న సిమెంటు, స్టీలు అదేవిధంగా మధ్యతరగతి ప్రజలువాడే నిత్యవసరాల పైన జీఎస్టి భారాన్ని తగ్గిస్తూ కేంద్రఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పార్లమెంటులో ఏకగ్రీవంగా తీర్మానిస్తూ చేసేందుకు కృషిచేసిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజలు రుణపడి ఉంటారని, నరేంద్ర మోడీకి పేద మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసు అన్నారు. వారిక ష్టాలు తీర్చేందుకు ఎల్లప్పుడూ మోడి ముందు ఉంటారని అన్నారు. నరేంద్ర మోడీకి పాలాభిషేకం మాత్రమే కాదని, పేద ప్రజల గుండెల్లో వారి గుడి కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మిన్నెలాపురం జలంధర్, సీనియర్ నాయకులు కూరల వెంకటరెడ్డి, దొంతల చంద్రమౌళి, చిమ్ముల నరేందర్‌రెడ్డి, పెండెం నాగేష్, ఉపాధ్యక్షుడు రాపల్లి చక్రపాణి, బీజేవైఎం ఉపాధ్యక్షుడు కక్కర్ల గణేష్, కేశయ్య, సాయి, పాల్గొన్నారు.

## వినాయకమిత్ర బృందంచే వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని బాలాజీ నగర్‌లో వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపంవద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. నవరాత్రులు ప్రత్యేక పూజలుచేసి గణనాథుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. వినాయక నవరాత్రి చివరిరోజులో భాగంగా కాలనీలోని చిన్నారులు గణేష్ మండపంవద్ద, వివిధ వేషాదరణ వేసి అందరినీ అలరించారు. చిన్నారులు వేసిన వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. తొమ్మిది రోజులు స్వామివారికి వివిధ రకాల పూజలు, ప్రసాదాలు, నైవేద్యాలు సమర్పించారు. చిన్నలకు పెద్దలకు ఆట పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి కమిటీ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు. స్వామివారి వద్ద ఉట్టి కార్యక్రమం నిర్వహించి గణనాథుడిని గంగమ్మ ఒడికి కాలనీవాసులు సాగనంపారు.



## టీం యువశక్తి వారియర్స్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ గణపతిహోమం

### -ముఖ్యఅతిథులుగా డీసీపీ, ఏసీపీ, డీఆర్వోలు

జనగామ టౌన్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో టీంయువశక్తి వారియర్స్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న శ్రీ (మట్టి) గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం అర్చకులు మయోజు ప్రవీణ్ ఆచార్యులు, అర్చకబృందం సమక్షంలో శ్రీలక్ష్మీ గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వెస్ట్‌జోన్ డీసీపీబి. రాజమహేంద్ర నాయక్, ఏసీపీపండరి చేతన్ నితిన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (డీఆర్వో) సుహాసిని హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. కార్యక్రమాన్ని టీం యువశక్తి వారియర్స్ సభ్యులు అన్నం సత్యపాల్ (సీసీ టు అడిషనల్ కలెక్టర్), కాదునూరి హరీశ్, ఇట్టబోయిన సందీప్, ఆకుల సందీప్, సిరికొండ మహేష్, వడ్డాలపు జగదీష్, పొన్నాల కృష్ణ, కావేరి సందీప్, కొత్తపల్లి పరమేష్, బండపల్లి శ్రవణ్, యెడ్ల క్రాంతి, కావటి అశోక్, పుట్ట నరేష్, కొత్తపల్లి వినయ్, దేగల శ్రీకాంత్, వడ్డాలపు దీపక్, వడ్డాలపు కార్తీక్, వడ్డాలపు లిఖిత్, జనగాం ప్రశాంత్, పెద్ది రాజు, వడ్డాలపు నితీష్, అజయ్, కాసుల విజయ్ దేశ్ సమన్వయించారు. అలాగే వార్డు పెద్దలు వడ్డాలపు రాజేందర్, చిగురు మాధవ్ కుమార్, అన్నం వాసు, వడ్డాలపు రాము, శ్యామ్, హరికృష్ణ, పిట్టల నరేందర్, పేర్ని స్వరూప రామాంజనేయులు, తిరువాయిపాడి అండాలు, తూముగంటి రాజేష్, వలబోజు సురేందర్ స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# బాలాజీ విద్యాసంస్థలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని బాలాజీ టెక్నో స్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ. రాజేంద్రప్రసాద్ రెడ్డి హాజరై ముందుగా డాక్టర్ .సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1888 సెప్టెంబర్ 5 న మద్రాసు ప్రెసిడెన్సిలోని తిరుత్తని లో జన్మించిన రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి అంచెలంచెలుగా ఎదిగి మొదటి ఉప రాష్ట్రపతిగా రెండవ రాష్ట్రపతిగా సేవలు అందించాడు. సోవియట్ రాయబారిగా ఉంటూ హిందూ బెనారస్ విశ్వవిద్యాలయానికి, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా సేవలందించాడని, రాజకీయవేత్తగా, తత్వవేత్తగా, రాజనీతిజ్ఞుడుగా అందించిన సేవలకు గాను భారత ప్రభుత్వంచే అత్యున్నత పురస్కారం "భారతరత్న"తోపాటు తన జీవితంలో నైట్ హుడ్, బ్రిటిష్ రాయల్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ గౌరవ సభ్యత్వంతో అనేక పురస్కారాలు పొందాడని తెలిపారు. తనకు చిన్నతనంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మురళీధర స్వామి , శ్రీరామమూర్తి, నరసింహారెడ్డి గార్లకు, నగదు పురస్కారముతో పాటు శాలువా కప్పి పాదాభివందనాలు చేసి సన్మానించారు. ఉపాధ్యాయులందరినీ సన్మానించి మెమెంటో అందజేశారు. బాలాజీ విద్యాసంస్థల కోశాధికారి డాక్టర్ ఏ. వనజ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు. ఈయన తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణమని తెలిపారు. డాక్టర్ .రాధాకృష్ణన్ దృష్టిలో ఉపాధ్యాయులు దేశంలో అత్యుత్తమ ఆలోచన గలవారుగా విశ్వసించేవారని గుర్తు చేశారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం అతని పుట్టినరోజు సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు.




## ముస్లింల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మిలాద్ ఉన్ నబి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహమ్మద్ ప్రవక్త జన్మది నోత్సవాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి వేడుకలను అత్యంత వైభోపేతంగా జరుపుకున్నారు. శుక్రవారం రోజు గ్రామాలలోని మసీదులలో ఇమామ్ సాబ్ లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శాంతి, కరుణ, ఐక్యతల సందేశాన్ని అందించారు. ఉప్పరపల్లి గ్రామంలో మజీదే మదీనా మసీదు వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మజిదే మదీనా మసీదు సదర్ సాబ్ జలీల్, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు సర్వర్, మహమ్మద్ షరీఫ్, అబ్దుల్ రహీం, భాషుమియా, హఫీజ్, రాజ్ మహమ్మద్, ఫైజుల్ రెహమాన్, మొయినొద్దీన్, అక్బర్, మోలానా, అప్పు, యాకూబ్, మీరా సాహెబ్, నజీర్, శంషుద్దీన్, అహమద్, అక్రమ్, రంజాన్, బందెల్లి, అందె వెంకట రాములు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఘనంగా జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు

నర్సంపేట, సెప్టెంబర్ 5. ప్రభాతవార్త



పట్టణంలోని 5సెప్టెంబర్ శుక్రవారం రోజున మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ఘనంగా జామా మస్జిద్ కమిటీ, జమాలే బహార్ దర్గా కమిటీ, తాజ్ ఖుర్షిదియా యూత్ కమిటీ, అల్ మదీనా యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి జామే మస్జిద్ లో జల్సా జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకుజామే మసీదులో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా 20 మంది యువత సేవా దృక్పథంతో ముందుకొచ్చి రక్తదానం చేశారు. మహ్మద్ ప్రవక్త యొక్క జీవితాన్ని ఆదర్శప్రాయంగా తీసుకొని జీవితంలో సేవా మార్గంలో, ప్రేమతో, స్నేహభావంతో ముందుకు సాగాలని మత పెద్దలు బోధించారు. మిలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా రక్తదాన కార్యక్రమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అందరికీ స్ఫూర్తిదాయకమని జామా మజీద్ కమిటీ అధ్యక్షులు మీర్జా మసూద్ అలీ బేగ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో , మత పెద్దలు మోలానా షాహిద్ రజా, మోలానా ఇమ్రాన్, మోలానా మహబూబ్, యాకూబ్, ఖలీల్, రషీద్, పాషా, జాహీద్, మహబూబ్, అ ఖిల్, ఖాదర్, సోను, మున్ను, అంకుష్, అయ్యూబ్, తాజ్, రఫీక్, గులాబ్, జమీల్, షరీఫ్, అబ్బూ, జలీల్, ముభిన్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డిపో సిబ్బంది

నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

పొగొట్టుకున్న డబ్బును తిరిగి ప్రయాణికురాలికి అందించి ఆర్టీసి సిబ్బంది నిజాయితిని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే నర్సంపేట బస్టాండ్‌లో వేములవాడ బస్సు ముందుగా ఎక్కి దిగి మళ్ళీ హన్మకొండ బస్సు ఎక్కిన నర్సంపేట టౌన్ ఎన్‌జీవో కాలనీ కి చెందిన కీసర రజిత అనే ప్రయాణికురాలు మనీ పర్సు పోగొట్టుకుంది. బస్సు డ్రైవర్ సహకారంతో బస్టాండు కంట్రోలర్ మల్లికార్జున్ అట్టి పర్సు అందులో ఆధార్ కార్డు, 7200/నగదు, రెండు బంగారు ఉంగరాలు అట్టి ప్రయాణికురాలకు అందజేయడం జరిగింది. ఆమె డిపో సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. నిజాయితీ చాటుకున్న సిబ్బందిని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ్మ అభినందించారు.



## భక్తి శ్రద్ధలతో వినాయకుడి ఉద్వాసన పూజా

నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



శివనగర్ రైతు బజార్ సమీపంలో ఏర్పాటుచేసిన వినాయకుడి నవరాత్రులు పూర్తి అయిన సందర్భంగా వినాయకుడి ఉద్వాసన పూజా కార్యక్రమం తదనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని స్థానిక మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్ ప్రారంభించారు. గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక పూజ ఉద్వాసన, నిమజ్జన కార్యక్రమం లో పాల్గొన్న స్థానిక మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్ స్థానిక నాయకులు వేల్పుల కన్నయ్య వేల్పుల శ్రీను, వేల్పుల సాంబయ్య, గుండెబోయిన శివకోటి, వేల్పుల సాయి తేజ్, పుట్టపాక లక్ష్మయ్య, మిరియాల ప్రభాకర్ రావు, బ్రాహ్మణ పెల్లి సుమన్, శ్రీరంగం వేణు, దోర్నాల శ్రీధర్, దోర్నాల సదానందం, బై కానీ రాజు, పాషికంటి రాజు, సంఘ రమేష్, ముకుంద రెడ్డి, అచ్చ కృష్ణ, ఇంద్రాల రమేష్, ఐలు బాలకృష్ణ స్థానికులు పూజ అనంతరం స్వామి వారి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అనిత ఎంపిక

దుగ్గొండి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన స్పార్క్ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న పి.అనిత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆకుతోట గార్డెన్‌లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన అనితను పాఠశాల డైరెక్టర్ రవి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవార్డు అందుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా సుమన్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనిలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటిని సభ్యులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రూపిక సుమన్, ప్రధాన కార్యదర్శిగా జల్లె బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా మగ్గిడి విష్ణువర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సౌరపు సాంబరాజు, క్యాషియర్‌గా సదిరం వినయ్, ప్రచార కార్యదర్శిగా మంచాల ప్రసన్న కుమార్, కార్యనిర్వాహక అధికారిగా మంచాల హరీష్‌లు ఎన్నికయ్యారు. అలాగే ఆర్గనైజర్‌గా పోతరాజు రవివర్మ, గేమ్స్ విభాగం కుటికల అఖిల్, సాయికుమార్, మంచాల క్రాంతి, సహాయ కార్యదర్శిగా గాదె వాసు, మంచాల హరినాథ్‌లు ఉన్నారు. ముఖ్య సలహాదారులుగా రూపిక శ్రావణ్‌కుమార్, మంచాల జనార్ధన్, మంచాల అమరేష్, జయరామ్, మంచాల గణేష్‌లు ఉన్నారు.

## కన్నుల పండుగగా గణనాథుడి నిమజ్జన వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

గణనాథుడి నిమజ్జన వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని గ్రామాల్లో వినాయకుడు మండపాల వద్ద కొలువు దీరాడు. తొమ్మిది రోజుల పాటు భక్తులతో నిత్యం పూజలందుకున్న గణనాథుడికి చివరి



రోజు భక్తులు మండపాల వద్ద పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పూజారుల సమక్షంలో మరోసారి గణనాథుడికి పూజలు నిర్వహించి నిమజ్జన వేడుకలు చేపట్టారు. యువతీ యువకులు, పిల్లలు అనే వయోబేదం లేకుండా ప్రజలు గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామాల్లోని చెరువులు, కుంటలు, వాగుల వద్ద ఏర్పాటు భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాటు చేపట్టారు. బ్యాండు, డప్పు చప్పుళ్ల మధ్య గణనాథుని ఊరేగింపుగా తీసుకెళ్లారు. బాయ్ బాయ్ గణేషా అంటూ చెరువుల్లో గణనాథున్ని నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. కాగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలిస్ బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

ఖానాపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గణనాథుని నిమజ్జన వేడుకలు భక్తులు భక్తి శ్రద్దలతో శుక్రవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద ఆదర్శ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రుల్లో లడ్డువేళం పాటలో వడ్డె వెంకటేష్ 27116 రూపాయలకు సీతారామచంద్రస్వామి ఆలయంలో గణపతి లడ్డును గుడిశెల సూరయ్య 14116, పోచమ్మ బజారులో పోచమ్మ యూత్ నిర్వహించిన గణపతి నవరాత్రుల్లో లడ్డు వేళం పాటను కళకోట రమణ 30116 రూపాయలకు లడ్డును వేళం పాటలో దక్కించుకున్నారు. ఈ నిమజ్జన వేడుకలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ రఘుపతి ముందస్తు జాగ్రత్తలు తీసుకొని నిమ్జన వేడుకలను పూర్తి చేశారు.

# పందిరి సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చు

**జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎల్ల సునీల్ కుమార్**



టేకుమట్ల సెప్టెంబర్ 05 ప్రభాతవార్త: పందిరి సాగుతో రైతులు తీగజాతి మొక్కల నుండి అధిక దిగుబడిని పొందవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎల్ల సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం టేకుమట్ల మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన బీస మొగిలి సాగుచేసిన కూరగాయల పందిరిలో బోడ కాకర చేపట్టారని ఈ పందిరి సాగును జిల్లా ఉద్యానవన అధికారి ఎల్ల అనిల్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పందిరి విధానంలో సాగు చేయడం వలన పంటకు ఎండ,వర్షం, గాలి వంటి వాతావరణం మార్పుల ప్రభావం తక్కువగా ఉంటుందని, కీటకాలు, వ్యాధులు, తక్కువ గా రావడం వలన పురుగు మందుల ఖర్చు తగ్గుతుందని, సాధారణ సాగుతో పోలిస్తే 25 నుంచి 30 శాతం అధిక దిగుబడి వస్తుందని, ఈ పందిరి సాగు ద్వారా పండించిన బోడ కాకర నాణ్యతతో ఉండి మార్కెట్లో మంచి ధర లభిస్తుందని ఆయన తెలిపారు. అంతేకాక పందిరి సాగు విధానానికి ప్రభుత్వ ప్రోత్సాహకం లభిస్తుందని, ఉద్యాన శాఖ నుండి సబ్సిడీ, సాంకేతిక సహాయం అందుబాటులో ఉంటుందని ఆయన వివరించారు. ముఖ్యంగా సన్న చిన్న కారు రైతులు పందిరి సాగు కూరగాయల నిర్మాణం చేపడితే ఒక యూనిట్( 20 గుంటల ) కు రూపాయలు 50 వేల వరకు రాయితీ ప్రభుత్వం నుంచి అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక రైతు గరిష్టంగా ఐదు యూనిట్ల వరకు ఈ రాయితీ పొందవచ్చని, మరిన్ని వివరాలకు జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయానికి వచ్చి సంప్రదించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎల్ల సునీల్ కుమార్ కోరారు.




## తెలంగాణ ఉద్యమకారుడు రవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

రేగొండ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమకారుడు పున్నం రవి జన్మదిన వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. శుక్రవారం మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పున్నం రవి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని హనుమకొండ లోని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నివాసంలో కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పున్నం రవికి స్వీట్లు తినిపించారు. పున్నం రవికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పూల గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు సేవలు అందించేలా కృషి చేయాలని పున్నా రవికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, పటెం శంకర్, ముదురుకొళ్ల తరుణ్, కొమురరాజు భాస్కర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్సు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి**

**భూపాలపల్లి డి.ఎస్.పి అవిరినేని సంపత్ రావు**

**గణప సముద్రం సరస్సు వద్ద ఏర్పాట్ల పరిశీలన**

ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



సరస్సు వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని గణపతుల నిమజ్జోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం గణప సముద్రం సరస్సు వద్ద నిమజ్జనోత్సవ ఏర్పాట్లను గణపురం సిఐ కరుణాకర్ రావు తో కలిసి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనోత్సవం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సింగరేణి రెస్క్యూ టీం బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని జెన్ కో సౌజన్యంతో క్రేన్ సరస్సు వద్ద అందుబాటులో ఉంచామన్నారు. భక్తులు సంయమనం పాటించి విగ్రహాల నిమజ్జనం చేసుకోవాలని డిఎస్పి సూచించారు. అనంతరం భక్తులతో కలిసి గణపతి విగ్రహాలను నిమజ్జనం చేశారు. డీఎస్పీ వెంట ఎస్ఐ రేఖ అశోక్, రెండవ ఎస్ఐ అమూల్య తదితరులు ఉన్నారు.

## ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో గణప సముద్రం వద్ద ఫ్లోట్ ఏర్పాటు

**సరస్సు వద్దే తయారుచేసిన సిబ్బంది**

ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



మొట్టమొదటిసారి గణప సముద్రం సరసు వద్ద గణపతుల నిమజ్జనోత్సవానికి ఇరిగేషన్ శాఖ భూపాలపల్లి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ప్రత్యేక చొరవతోరూ 35 వేలతో ఫ్లోట్ వెదురు బొంగులు ఇనుప డ్రమ్ములతో ఏర్పాటు చేశారు. చెరువు లోతు తక్కువగా ఉండడంతో విగ్రహాలను లోపలికి తీసుకెళ్లడం కష్టంగా మారడంతో వరంగల్ నుండి ప్రత్యేకంగా ఫ్లోట్ ను తయారు చేసే సిబ్బందిని రప్పించి సరస్సు వద్ద తయారు చేయించారు. ఐబి డిఈఈ వరుణ్, ఏఈ శ్రీనివాసుల ఆధ్వర్యంలో సిబ్బంది ఫ్లోట్ న్ తయారు చేయించారు. దీంతో భారీ విగ్రహాలు కూడా క్రేన్ సాయంతో ఫ్రోట్ పై పెట్టి సరస్సు లోపల నిమజ్జనం చేశారు.

## రోడ్డు ప్రమాద మృతులతో భావిసింగ్ పల్లి లో విషాదం

చిట్యాల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :



మండలంలోని భావిసింగ్ పల్లి గ్రామానికి చెందిన కలువాల సంజీవ్, గూడపాక నరసయ్య లు భూపాలపల్లి పట్టణంలోని బాంబుల గడ్డలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన కలువాల సంజీవ్, కోడెపాక నరసయ్య లకు ఇందిరమ్మ గృహాలు మంజూరయ్యాయి. ఇటుక కోసం ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లారు. ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనం అధిక వేగంతో వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడం వల్ల నరసయ్య (55) అక్కడికక్కడే మృతి చెందగా, సంజీవ్ ను ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందిస్తున్న క్రమంలో మృతి చెందాడు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వినాయక నిమజ్జనం రోజు మృత్యువాత పడటం గ్రామంలో విషాదం అనుకుంది. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని బావు సింగ్ పల్లి మాజీ సర్పంచ్ దామర బోయిన నారాయణరావు కోరారు.

## చిట్యాల లో ఘనంగా విఘ్నేశ్వరుడి నిమజ్జనం

చిట్యాల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త;

మండలంలో విగ్నేశ్వరుడి నిమజ్జనం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. వాడవాడలా ఏర్పాటుచేసిన గణేష్ శోభాయాత్ర లు డప్పు చప్పుళ్ళు, డిజె సప్పులతో ఘనంగా ఊరేగించారు. అనంతరం నవాబుపేట గ్రామ శివారు చలివాగులో పోలీసుల బంధవస్తు మధ్య నిమజ్జనం చేశారు. భక్తులు నవరాత్రులు వివిధ రూపాలలో విఘ్నేశ్వరున్ని ఆరాధించారు. ప్రతి ఇంటి నుండి టెంకాయ, పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు. అనంతరం భారీ సంఖ్యలో భక్తులు శోభాయాత్రలో పాల్గొని తమ విఘ్నాలు తొలగాలని విగ్నేశ్వరుని ఆరాధించారు. అనంతరం విగ్నేశ్వరుని చలి వాగులో నిమజ్జనం చేశారు. గత పది రోజులుగా మారుమోగిన మైకులు 10 గంటల అనంతరం మూగబోయాయి. తొమ్మిది రోజులుగా పూజించిన విగ్నేశ్వరుడి లడ్డూలను వేలంపాట ద్వారా భక్తులు దక్కించుకున్నారు. మండల కేంద్రం శివారు మహారాజుల కాలనీలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడిని శోభాయాత్ర అనంతరం చలి వాగులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆయా మండపాల అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గణప సముద్రం వద్ద శాశ్వత విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**ట్రాన్స్ఫార్మర్ ను బిగించిన ట్రాన్స్ కో అధికారులు**

ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మండల కేంద్రంలోని గణప సముద్రం సరస్సు నిమజ్జనోత్సవ స్థలం వద్ద ట్రాన్స్ కో ఆధ్వర్యంలో శాశ్వతంగా విద్యుత్ స్తంభాలను ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం బురకాయల గూడెం గ్రామం బతుకమ్మ వేడుకలకు గణపతి నిమజ్జోత్సవానికి గ్రామం నుండి తాత్కాలికంగా విద్యుత్తులైట్లను ఏర్పాటు చేసే వారు దీంతో నేలపై నుండి విద్యుత్ వైర్లు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని భావించిన ట్రాన్స్ కో ఎస్ ని మల్హార్ నాయక్, డి ఈ పాపిరెడ్డి ఆదేశాలతో గణపురం ట్రాన్స్ కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విద్యుత్ శాఖ సిబ్బంది శ్రమించి 8 విద్యుత్ స్తంభాలను నూతనంగా ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. నిమజ్జనోత్సవంతో పాటు బతుకమ్మ వేడుకలకు కూడా విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉంటుందని ఏఈ వెంకటరమణ తెలిపారు.

## జాతీయ స్థాయి కరాటేలో మెరిసిన పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు

పర్వతగిరి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



ఇల్లంద కాకతీయ స్కూల్లో గురువారం జరిగిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలలో అన్నారం పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. క్రమశిక్షణ, కఠిన శ్రమ, నైపుణ్యంతో పోటీలలో పాల్గొన్న విద్యార్థులు వివిధ స్థాయిలలో విజయం సాధించడం విశేషం. విద్యార్థుల ఈ అద్భుత విజయంపై పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేస్తూ, వారిని మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# చిరునవ్వు మల్టీ స్పెషాలిటి దంతవైద్యశాల ప్రారంభం

**-ప్రారంభించిన**

**ఎమ్మెల్సీ రవీందర్‌రావు**



**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్5, ప్రభాతవార్త:** మహబూబాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళపల్లి కన్న కుమారుడు డాక్టర్ మంగళపల్లి సుమంత్ చిరునవ్వు మల్టీ స్పెషాలిటి దంతవైద్యశాలను స్థానిక ఎల్.ఐ.సి కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేయగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. డాక్టర్ సుమంత్‌ను తన చైర్‌లో కూర్చొబెట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన దంతవైద్యశాలను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా ఇక్కడ వైద్యం అందుతుందన్నారు. ఎంతో అనుభవం ఉన్న వైద్యులు సుమంత్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సతీమణి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమామురళినాయక్, మాజీ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వివేక్, అజయ్‌సారథి, డాక్టర్ నెహ్రూ, డాక్టర్ జగదీష్, చింత రమేష్, వడ్డెబోయిన శ్రీనివాస్, చెలమల నారాయణ, నాళ్ల నర్సింహరావు, లకావత్ పద్మ, ఎం.డి ముస్తాఫా, వంకాయలపాటి రామారావు, సురేష్(నాయుడు) తదితరులు పాల్గొన్నారు.


మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు


## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**-కేసు నమోదు చేసిన టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**



**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్5, ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతిచెందిన సంఘటన శుక్రవారం జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని కురవి మండలం తాట్యతండాకు చెందిన భూక్య రాంబాబు(28) కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం డ్యూటికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి తన పెద్దబావ కారును తీసుకొని వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్ వచ్చిందన్నారు. శుక్రవారం ఉదయం జిల్లాకేంద్రంలోని గాయత్రి గుట్ట వద్ద కారులో వ్యక్తి చనిపోయి ఉన్నాడని సమీప బందువు ఫోన్ ద్వారా తెలుసుకున్న వారు సంఘటనా స్థలానికి వచ్చి చూడగా తమ కుమారుడేనని వారు నిర్ధారించారు. మృతుని తండ్రి భూక్య కిషన్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు.

## విద్యార్థుల జీవితాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకే ఉంది

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



విద్యార్థుల జీవితాన్ని మార్చే శక్తి ఒక్క ఉపాధ్యాయులకే ఉందని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉందని విద్యార్థులను ఆ భవిష్యత్తుకు సిద్ధం చేసే శక్తి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైందని ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదని ఒక మార్గదర్శకుడని, ప్రేరణశక్తి, సమాజ నిర్మాత అన్నారు. భవిష్యత్ తరాలను తయారుచేయడంలో ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన 12మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, అప్పారావు, సంతోష్, ఆజాద్, పూర్ణచందర్, ఉమామహేశ్వర్, సతీష్, శ్రీనివాస్, ఆయా మండలాల ఎంఈవోలు పాల్గొన్నారు.

## సేవాలాల్ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్5, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 9న సేవాలాల్‌సేన ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను విజయంతం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్ననాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఓసి క్లబ్‌లో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు నందులాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆవిర్భావ ఉత్సవాలను జిల్లా, మండల, గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్‌నాయక్ అడుగు జాడల్లో నడుస్తూ వారి సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్‌నాయక్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలన్నారు. మాలోతు సురేష్‌నాయక్, రాంబాబునాయక్, బోడ సుమన్, భూక్య నరేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మలేరు వాగులో పడి రైతు మృతి



**బయ్యారం, సెప్టెంబర్5, ప్రభాతవార్త:** గంగారం మండలంలోని పందెం గ్రామానికి చెందిన బచ్చల రవి(38) ఈ నెల మూడవ తేదీన గంగారం మండలం పందెం పరిసర ప్రాంతంలో తమ వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. శుక్రవారం స్థానిక మిర్యాల పెంట గ్రామానికి చెందిన సుందర్ ఉమ్మలేరు వాగులో మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహం బచ్చల రవిగా గుర్తించారు. మృతుని బార్య అన్నపూర్ణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

## బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్5, ప్రభాతవార్త:**



జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని వృత్తులను తయారుచేసేది ఉపాధ్యాయ వృత్తి అన్నారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైందని దేశ భవిష్యత్తును తయారుచేసే శక్తి ఉపాధ్యాయులకు ఉందన్నారు. ఈ సందర్భంగా 35మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామరాజు బిక్షపతి, శ్యామల్‌రావు, వెంకటేశ్వర్లు, అరుణ్‌కుమార్, శ్రీనివాస్, వెంకటరెడ్డి, ఉప్పలయ్య, వీరయ్య, గుండు సులోచన, స్నేహబిందు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగూడూరులో ఘనంగా గణేష్ నిమజ్జనం

**చిన్నగూడూరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త:**



గణపతి నవరాత్రి సందర్భంగా తొమ్మిదిరోజులు పూజలందుకున్న గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి ఉట్టికొట్టి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలకేంద్రంలో పలు ఏరియాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా రావుల రాంరెడ్డి మాట్లాడుతూ గణపయ్య ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో రావుల ప్రమోద్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్దయాకయ్య, గౌరీష, రాము, వెంకటరాములు, రాంబాబు, యాకన్న, రహీంపాషా, యాకుబ్‌పాషా, మదర్, యాదగిరి, ఉదయ్, దుర్గ, వివేక్, దేవేందర్, వెంకన్న, బిక్షం, యాకుబ్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జష్నే ఈద్ మిలాదున్ నబీ వేడుకలు

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్5, ప్రభాతవార్త:**



మహ్మద్ ప్రవక్త మహ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఈదులపూసపల్లిలోని హజరత్ సయ్యద్ ఇమామ్ షావలి రహమతుల్లాఅలై దర్గా వద్ద ముస్లిం పెద్దలు జుమ్మా నమాజ్ చేసి ప్రత్యేక ప్రార్ధనలు, ఫాతిహాలు నిర్వహించి భక్తులకు పాయసాన్ని పంచారు. అన్వర్ తాజీ నిజామి, ఎం.డి హారున్, చాంద్, రహిమాన్ ఖాదిరి, రజాక్, బాజీ, సుభాన్ కుతుబుద్దిన్, అజీమ్, మూసా ఖాదిరి, ఆరిఫ్, ఇమాం షావలి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**చిన్నగూడూరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త:**



దేశంలో సామాన్య ప్రజలు ఉపయోగించే నిత్యావసర సరకులపై జీఎస్టీ తగ్గించడంతో మండలంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండలపార్టీ అధ్యక్షుడు ఘనగాని వేణు మాట్లాడుతూ సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రధాని మోడీ జీఎస్టీని తగ్గించారని అన్నారు. మావర్ల నవీన్, మధు, ఈశ్వర్‌రావు, శ్రీకాంత్, దశరథం, బిజెపి నాయకులు పాల్గొన్నారు.


## గణనాథుని వద్ద అన్నప్రసాద వితరణ

**గార్ల, సెప్టెంబర్5, ప్రభాతవార్త:** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మండలకేంద్రంలోని స్థానిక ఎడ్ల అప్పయ్య ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల శ్రీరామ్‌యాదవ్, కృష్ణగౌడ్, కందునూరి శ్రీనివాస్, గుండా వెంకటరెడ్డి, గంగావత్ లక్ష్మణ్, హత్తిరాం, లచ్చిరాం, నర్సయ్య, మురళి తారక్, బన్సిలాల్, శ్రీనివాస్, భాస్కర్, రమేష్, హనీ, శ్రీరామ్ యాదవ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి గణనాథుడు

*ఇనుగుర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 5*

నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి శుక్రవారం చేరుకున్నాడు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో



వినాయక నిమజ్జనానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాన్ని ఎస్పి రామ్నాథ్ కే కేన్ సందర్శించారు. కాగ శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో 9 రోజులపాటు అంగరంగ వైబోవంగా నిర్వహించిన గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ తరంగిణి, ఎంపీడీవో హరి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి లక్షి శ్రీ కాంత్, వద్దిరాజు దేవేందర్, వద్దిరాజు మోహన్, పింగిలి శ్రీనివాస్, గండు నాగన్న, లింగాల నరసయ్య, వజనపల్లి శ్రీధర్, విద్యుత్ అధికారులు యశ్వంత్, పంచాయితీ, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది మధు, వినయ్, శ్రీను, ఐలయ్య, వివిధ గ్రామాల కార్యదర్శులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేయాలి....

### నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పి....

*తొర్రూరు సెప్టెంబర్ 05 ప్రభాతవార్త*

తొర్రూర్ డివిజన్ కేంద్రంలో గణేష్ నవరాత్రులు పూర్తి కావడంతో తొర్రూరు పెద్ద చెరువు వద్ద గణపతి నిమజ్జనం కోసం చేసిన ఏర్పాట్లను



శుక్రవారం జిల్లా పోలీస్ సూపరిండెంట్ రామ్నాథ్ కేకన్ స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని సూచించారు తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తీసుకువచ్చే క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు పోలీసువారి నిబంధనలను ఉల్లంగించరాదని తెలిపారు అలాగే భక్తులు నిమజ్జన సమయంలో తగు జాగ్రత్తలు పాలిటించి పోలీసులకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్, సిఐ గణేష్ ఎస్సైలు ఉపేందర్, క్రాంతి కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గణపతి లడ్డు రూ. 41 వేలు

*కొత్తగూడ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని జవహర్లాల్ నెహ్రూ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో పూజలు



అందుకున్న గణపతి లడ్డూను శుక్రవారం వేలం వేశారు. ఈ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క కోడలు కుసుమాంజలి సూర్య ఈ లడ్డు ప్రసాదాన్ని రూ. 41 వేలకు పాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమం లో జే ఎల్ ఎన్ వై సి అధ్యక్షులు మల్లెల రణధీర్, ఉపాధ్యక్షులు యాదగిరి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొట్టె శ్రీనివాస్, కోశాధికారి హలవత్ సుమన్, సంస్కృతిక కార్యదర్శి వజ్జ రాహుల్, కంగాల నాగేశ్వర్ రావు, ఇరుప రాజేశ్వర్, పరుశరాములు, కొట్టె విజయ్, ఇరుప చందు, ఏంపల్లి కృష్ణ, దోనాల లక్షీ శ్రీమనారాయణ, రంజిత్, కార్తీక్, పాల్గొన్నారు.

## హనుమకొండలో భారీ బందోబస్తు నడుమ వినాయక నిమజ్జనం

### వాడ వాడలా నిమజ్జనానికి బయలుదేరిన వినాయకులు

*సెప్టెంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*


హనుమకొండలో నిమజ్జనానికి భారీగా తరలిన వినాయకులు, తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వినాయకులు భువి నుంచి కైలాసానికి టాటా చెబుతూ బయలుదేరారు. ప్రతివాడలో వినాయకులు పూజలు అందుకొని మళ్లీ సంవత్సరానికి వస్తామంటూ కైలాసానికి ఎగుతున్నారు. వినాయక ఊరేగింపు కు భక్తులు భారీగా తరలి వెళ్తున్నారు. వినాయక ఊరేగింపు భారీ డప్పు సప్పుల్లా మధ్య, అమిత ఆనందోత్సాహాలతో ఊరేగింపు జరిగింది. మహిళలు డ్యాన్సులతో, కోలాటాలతో భారీ ఊరేగింపు నడుమ నిమజ్జనానికి బయలుదేరారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## మాటలు నీటి మూటలేనా

*కేసముద్రం 5, సెప్టెంబర్ ప్రభాతవా*

క్రేసముద్రం మున్సిపాలిటీ గా ఏర్పడిన అభివృద్ధి పనులు మాత్రం శూన్యం. గుంతల మయంగా రోడ్లు... పేరుకు మాత్రం కేసముద్రం ఆసియా ఖండంలోనే పేరుగాంచిన వ్యవసాయ మార్కెట్ అనునిత్యం రైతులు వారు పండించిన ధాన్యాన్ని మార్కెట్కు తీసుకొచ్చే క్రమంలో అటు కోరుకొండ పల్లి నుండి ఇటు అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్లు గుంతల మయంగా మారడంతో అటు రైతులు నిత్యం వాహనదారులు ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ఎక్కడ ఏ గుంత ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు వర్షాల కారణంగా రోడ్లు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. ఎన్నోసార్లు ప్రజలు రోడ్ల మరమ్మత్తు చేయాలని అధికారులను రాజకీయ నాయకులను విన్నవించుకున్న ఏ ఒక్కరు పట్టించుకునే నాధుడే కరువయ్యాడని వాపోతున్నారు. ఇటీవల ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేసినప్పటికీ అభివృద్ధి పనులు మాత్రం శూన్యం. మండలానికి మంజూరైన అభివృద్ధి పనులు ఎక్కడ.... ఏది ఏమైనా గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసముద్రం మండలాన్ని మున్సిపాలిటీగా చేస్తామని ఎన్నోసార్లు హామీ ఇచ్చిన అది నెరవేరేకపోయేసరికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం అది అమలుకు నోచుకుంది. . బాగానే ఉంది కానీ హామీలు ఇచ్చిన డిగ్రీ కాలేజ్. పాలిటెక్నిక్ కాలేజ్. ఫైర్ స్టేషన్. విద్యుత్ సబ్స్టేషన్లు. సెంట్రల్ లైటింగ్. రోడ్ల మరమ్మత్తులు. ఆస్పత్రి విస్తరణ.. వీటిల్లో హామీలు ఇచ్చిన ఏ ఒక్క పని ముందుకు సాగడం లేదు. మండలంలోఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగితే మహబూబాబాద్ నుండి కేసముద్రం రావడానికి కనీసం గంట సమయం పడుతుంది. అప్పటికే జరగవలసింది జరిగిపోతుంది. ఎన్నోసార్లు మండల ప్రజలు ఫైర్ స్టేషన్ను కావాలని మొరపెట్టుకున్న ఇంతవరకు అమలు కావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కృషి చేయాలని మండల వాసులు కోరుకుంటున్నారు.



# తొర్రూరు వార్త

## ఘనంగా వినాయక నిమజ్జనం

*నర్సింహులపేట, సెప్టెంబర్ ప్రభాతవార్త*

నర్సింహులపేట మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జన ఉత్సవాలను స్థానికులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళల



కోలాటం, యువతీయువకుల నృత్యాల నడుమ శోభాయాత్రను కన్నుల పండగగా నిర్వహించారు. భక్తులు రంగులు చల్లుకుంటూ కులమతాలకు అతీతంగా నృత్యాలు చేస్తూ లంబోధరుడి ఊరేగింపులో ముందుకు సాగారు. భక్తి పారవశ్యంతో జైభోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు. మళ్లీ రావయ్య గణేశా.. అంటూ విగ్రహాలను చెరువులకు తరలించారు. డప్పు చప్పుల్లతో కోలాహలంగా నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. పలు విగ్రహాల వద్ద లడ్డూలు వేలం పాట నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా స్థానిక ఎస్సై మాలోతు సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

*నర్సింహులపేట, సెప్టెంబర్ ప్రభాతవార్త*

నర్సింహులపేట మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జన ఉత్సవాలను స్థానికులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళల



కోలాటం, యువతీయువకుల నృత్యాల నడుమ శోభాయాత్రను కన్నుల పండగగా నిర్వహించారు. భక్తులు రంగులు చల్లుకుంటూ కులమతాలకు అతీతంగా నృత్యాలు చేస్తూ లంబోధరుడి ఊరేగింపులో ముందుకు సాగారు. భక్తి పారవశ్యంతో జైభోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు. మళ్లీ రావయ్య గణేశా.. అంటూ విగ్రహాలను చెరువులకు తరలించారు. డప్పు చప్పుల్లతో కోలాహలంగా నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. పలు విగ్రహాల వద్ద లడ్డూలు వేలం పాట నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా స్థానిక ఎస్సై మాలోతు సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గురువులను సన్మానించిన మాజీ సర్పంచ్

*పరకాల సెప్టెంబర్ 5 (ప్రభాత వార్త)*

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల మండలంలోని లక్షీ శ్రీపురం గ్రామ మాజీ సర్పంచ్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ తన గురువులు ఆముదాలపల్లి తిరుపతి, దండ్రే దశరథంల ఆశీర్వాదం తీసుకొని ఘనంగా సన్మానించారు. అనంతరం మల్లేశం గౌడ్ మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించే వారే గురువులు అని తెలిపారు. జీవితంలో గురువును మించిన దైవం ఉండదని అలాంటి శిష్యులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడు గురువుకు ఎన్నో కోట్ల ఆస్తులను కూడగట్టుకున్న వారవుతారన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



# గంగమ్మతల్లి ఒడికి గణపయ్య

## గూడూరులో ఘనంగా నిమజ్జనోత్సవం

## రూ.లక్షకు లడ్డు ప్రసాదం వేలం

*గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

నవరాత్రులు భక్తుల పూజలందుకున్న గణపయ్య శుక్రవారం గంగమ్మతల్లి ఒడికి చేరుకున్నాడు. సంపూర్ణ భక్తి పారవశ్యంతో, ఆట పాటలతో బొజ్జ గణపయ్యలను వీధివీధిన ఊరేగించి నిమజ్జనానికి తరలించారు. ఇంటింటికి భక్తులు ఊరేగింపుగా వస్తున్న గణపయ్యలకు మంగళహారతులు పట్టి మొకరిల్లారు. గత నెల 27న వినాయకచవితి పర్వదినం సందర్భంగా గూడూరుతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలకు తెరలేపారు. వీధికోటన్నట్టుగా మండపాలను ఏర్పాటు చేసి గణపయ్యలను ప్రతిష్టించి రోజుకో తీరున పూజలు నిర్వహించారు. నవరాత్రులు ముగిసిన తర్వాత శుక్రవారం గణపయ్యను సాగనంపే వేడుక ఘనంగా నిర్వహించారు. పోలీసుల లెక్కల ప్రకారం మండలంలో 155 చోట్ల మండపాలు ఏర్పాటు చేసి నవరాత్రి వేడుకలు కొనసాగించారు. కాగా కొంతమంది ఒకరోజు ముందే గురువారం రోజే వినాయక విగ్రహాలను పాకాలవాగులో నిమజ్జనం చేయగా శుక్రవారం పెద్ద సంఖ్యలో ఈ నిమజ్జనవేడుకను పూర్తి చేసారు. స్థానిక అరవింద విద్యాలయం వారి ఆధ్వర్యంలో ఆరోజు ఉదయం పట్టణంలో నిర్వహించిన గణపతి శోభాయాత్ర అత్యంత శోభాయమానంగా కొనసాగింది. వందలాది మంది విద్యార్థుల వివిధ వేశధారణలు, బోధనాసిబ్బంది ప్రత్యేక డ్రెస్‌కోడ్‌తో కోలాటాలు, నృత్యాలు, డిజె పాటలతో వీధులన్నీ మారుమోగాయి. ప్రధాన వీధుల గుండా నాలుగు గంటలపాటు శోభాయాత్ర నిర్వహించి పట్టణ సమీపంలోని పాకాల వాగులో గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేసారు. కాగా శుక్రవారం రాత్రి 7 గంటల నుండి పట్టణంలోని పలు వీధుల్లో గణేష్ నవరాత్రులు నిర్వహించిన వారు గణపతి విగ్రహాలను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించి ప్రత్యేక దుస్తులు ధరించి కోలాటాలు, నృత్యాలతో పట్టణ ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించి పాకాలవాగులో విగ్రహాలను నిమజ్జనం చేసారు. చుట్టు పక్కల గ్రామాల నుండి కూడా గణపతి విగ్రహాలను గూడూరుకు తరలించి వాగులో నిమజ్జనం చేసారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా పలు చోట్ల నిర్వాహకులు గణపతి లడ్డు ప్రసాదం వేలం వేయగా లడ్డూలు దక్కించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. పట్టణంలోని సింధూర్ కాలనీ గణేష్ మండపం వద్ద నిర్వహించిన లడ్డూ వేలంలో మాదాసి రమేష్ దంపతులు రూ.లక్ష పదహారులకు లడ్డు దక్కించుకున్నారు. ఇదిలా ఉండగా గ్రామపంచాయతి ఆధ్వర్యంలో వాగు వద్ద లైటింగ్ ఏర్పాటు చేయగా నిమజ్జన సమయంలో ప్రావిణ్యులైన ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించగా స్థానిక వైద్య సిబ్బంది కూడా అత్యవసర సేవల కోసం విధి నిర్వహణలో ఉన్నారు.





## ప్రధాని చిత్రపటాటనికి పాలాభిషేకం

*గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

సామాన్యులకు ఊరటనిచ్చే విధంగా కొన్ని సేవలపై కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి తగ్గింపు చేయడాన్ని హర్షిస్తూ బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో



గూడూరులో శుక్రవారం ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈమేరకు స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీపావళి కానుకగా జిఎస్టీ తగ్గింపును ప్రకటించి సామాన్యులకు నిత్యావసరవస్తులు అందుబాటు ధరలోకి తేవడంతో పాటు ఆరోగ్యబీమా సదుపాయాన్ని కూడా కల్పించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లుతో పాటు నాయకులు మెరెడ్డి సురేందర్, రాంబాబు, మేర్గు మల్లయ్య, సుధాకర్, శ్రీశైలం, రాజు, రవి, నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌పై అభిమానంతో బోర్డు ఆవిష్కరణ

*గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

ఆపరేషన్ సింధూర్‌పై ఆ వీధి వాసులు తమ అభిమానాన్ని వినూత్నంగా ప్రదర్శించారు. పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ప్రభుత్వం దాడులు నిర్వహించి ఉగ్రస్థావరాలను మట్టుబెట్టిన విషయం తెలిసిందే. కాగా గూడూరులోని నెక్కొండ రోడ్డుకు ఉన్న ఓ వీధి వాసులు తమ వీధికి సింధూర్‌మార్గ్‌గా నామకరణం చేసుకొని సామూహికంగా ఆపేరుతో ఉన్న బోర్డును కూడా ఆవిష్కరించుకున్నారు. ఇద్దరు మహిళా సైనికాధికారుల నాయకత్వంలో ఈ సింధూర్ ఆపరేషన్ జరిగిందానికి సూచనగా బోర్డు ఆవిష్కరణలో మహిళలే పాల్గొనడం విశేషం. అంతే కాకుండా సింధూర్ కాలనీ పేరుతో కూడా అక్కడ గణపతి నవరాత్రులు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.





## దైవభక్తికి తోడు దేశభక్తి

*గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా దైవభక్తితో పాటు దేశభక్తిని కూడా ప్రదర్శించి ప్రజలను ఆకట్టుకున్నారు. గూడూరు మండల కేంద్రంలో శుక్రవారం అరవింద విద్యాలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి శోభాయాత్రలో జాతీయజెండా రెపరెపలాడింది. ఊరేగిస్తున్న గణపయ్య విగ్రహం ముందు జాతీయ జెండాను చేతబూని నృత్యాలు చేస్తూ దైవ భక్తితో పాటు దేశభక్తిని కూడా చాటిచెప్పిన తీరు శోభాయాత్రలో ప్రత్యేకతను సంతరించుకోగా ఈ దృశ్యం పట్టణవాసులను ఆకట్టుకుంది.




## 32కు పెరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల సంఖ్య

*గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన వారి సంఖ్య 32కు చేరింది. ప్రభుత్వం తొలిసారిగా మండల స్థాయిలో కూడా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఉపాధ్యాయ దినోత్సవం రోజు వారిని సన్మానించాలని సూచించిన నేపథ్యంలో ఎమ్మార్సీ ఆధ్వర్యంలో ఆ ప్రక్రియ దిశగా చర్యలు చేపట్టారు. మండలంలోని స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఆయా హెచ్‌ఎంల సహకారంతో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక తంతు చేపట్టి ఈనెల 4న 26 మంది ఉపాధ్యాయులతో పాటు ఒక సిఆర్‌పితో కూడిన జాబితాను ఎమ్యీఓ రవికుమార్ మీడియాకు వెల్లడించారు. కాగా శుక్రవారం మరో నలుగురు ఉపాధ్యాయులను మరో ఎమ్మార్సీ ఉద్యోగిని ఇందులో కలుపుతూ ఆ సంఖ్యను 32కు పెంచి ప్రకటించారు. ఈనెల 6న మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే కార్యక్రమంలో ఈ 32 మందిని సన్మానించనున్నట్లు తెలిపారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

*కేసముద్రం, సెప్టెంబర్ 5 ప్రభాతవా*

కేసముద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల



కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ ఉపాధ్యాయులను సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైందని, వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,విద్యార్థుల భవిష్యత్తుతో పాటు, దేశ భవిష్యత్తు కూడా ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో అన్నదానం

*కేసముద్రం, సెప్టెంబర్ 5, ప్రభాతవా*

మ్తండలంలోని మహమూద్ పట్నంలో జై శ్రీరామ్ గణేష్ మండపంలో విశ్రాంత తహసీల్దార్ కాసుల రత్న విరాచారీ, కాసుల అశోక్ సౌజన్యంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా కోరుకొండపల్లి వాస్తవ్యులు వరంగల్ మామూనూరు ఏసీపీ ఎన్. వెంకటేశ్వర్లు, హన్మకొండ ఇంటలిజెన్స్ ఏసీపీ మూల జితేందర్ రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ బి. చొక్కారావులు పాల్గొని అన్నదానవితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎసబోయిన కేతమ్మ, ఎల్లయ్య, జై శ్రీరామ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కిసార భాస్కర్ రెడ్డి, కాసోజు యాకంతాచారి, బోయిన వెంకన్న, ఎశబోయిన మురళి, పోలు వెంకన్న, బద్దుల తిరుపతి, గుడెల్లి ముత్తయ్య, కంభోజ యాకయ్య, మల్యాల రాములు, పెరుమాండ్ల అనంత రావు, ముంజాల యాకసాయిలు తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ ఒడికి చేరిన గణనాధుడు

**-డప్పుచప్పుళ్లు, నృత్యాల మధ్య గణపయ్య శోభాయాత్ర**

**-ఘనంగా నిమజ్జన వేడుకలు**

**-పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



గత తొమ్మిది రోజుల నుండి పూజలందుకున్న గణపయ్య చివరి రోజు ప్రత్యేక పూజలందుకొని గంగమ్మ ఒడికి చేరాడు. జిల్లాలో వాడవాడల గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసిన ప్రతి రోజు ఒక్కో విధంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాతలు, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పలు విగ్రహాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ



గణపతి మండపాల్లో తొమ్మిదిరోజుల పాటు వివిధ కార్యక్రమాలు, పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. చివరి రోజు ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి విగ్రహాల వద్ద తొమ్మిది రోజుల పాటు ఉంచి పూజలు నిర్వహించిన లడ్డులకు చివరి రోజు వేలం పాటలు నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా పట్టణంలోని నిజాం చెరువు వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తరుపున స్థానిక ఫారెస్ట్ కార్యాలయం వద్ద వేదికను ఏర్పాటు చేసి గణపతి విగ్రహాలను సాగనంపారు. భక్తుల నృత్యాలు, మహిళల కోలాటాలు, డప్పుచప్పుళ్ల మధ్య గణపతి విగ్రహాలు శోభాయాత్రగా స్థానిక నిజాం చెరువు వద్దకు చేరాయి. నిజాం చెరువువద్ద ప్రత్యేక వేధికను ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ తక్కెళ్లిపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్, డిఎస్పి తిరుపతిరావులతో పాటు జిల్లా అధికారులు విగ్రహాలకు పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గణపతి ఆశీస్సులు ఎల్లవేళలా జిల్లా ప్రజలకు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. గణపతి మండపాల నిర్వహకులు జాగ్రత్తలు పాటిస్తూ పోలీసుల సూచనల మేరకు నిమజ్జనం చేసుకోవాలని కోరారు. భారీ క్రైన్‌లతో విగ్రహాలను ఒక్కోటిగా నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, మాజీ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, నాళ్ల నర్సింహరావు, డిఈ ఉపేందర్, సిఐలు, ఎస్సైలు, ఆయా శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటి సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా వినాయక నిమజ్జనం కార్యక్రమం

నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

నవరాత్రులను పురస్కరించుకొని నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు నేటితో ముగియడంతో భక్తులు వినాయకుని నిమజ్జనాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన గణనాథునికి నిమజ్జన



కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దొంతి కుమార్తె అనన్యరెడ్డి చేతుల మీదుగా హన్మకొండలోని పద్మక్షమ్మ గుడివద్ద ఉన్న చెరువులు నిమజ్జనం చేశారు. అదేవిధంగా పట్టణంలోని వాసవి కళ్యాణమండపం అంగడి స్థలం ప్రధాన రహదారులతో పాటు పలు వీదులలో నిర్వహించిన గణపతులను భక్తులు కోలాటాలు, డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఊరేగింపు చేస్తూ పట్టణ శివారులోని దామెర చెరువులో ఘనంగా నిమజ్జన కార్య క్రమాన్ని నిర్వహించారు.



# కల్వకుంట్ల కుటుంబంలో కాళేశ్వరమే కల్లోలానికి కారణం..!

**- అక్రమ ఆస్తుల పంపకాల్లో తేడావల్లే పంచాయతీ..!!**

**- దేవాదుల లేకపోతే జనగామ ఎడారిగా మారేది**

**- గత ప్రభుత్వం దేవాదులను పట్టించుకోలేదు**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :





కల్వకుంట్ల కుటుంబంలో కల్లోలనికి కాళేశ్వరం ద్వారా సంపాదించిన వేల కోట్లు, ధరణి ద్వారా సంపాదించిన వందల ఎకరాల అక్రమ ఆస్తుల పంపకాల పంచాయతీనే కారణమని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. లింగాలఘనపూర్ మండలం నవాబ్ పేట రిజర్వాయర్ నుండి నీటి విడుదల కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల్ల కిరణ్ కుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ గేట్‌వాల్ ఓపెన్ చేసి నీటిని విడుదల చేసి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ లింగాల ఘనపూర్ మండలంలో మొట్ట మొదటి సారి కాలువలలో నీళ్ల పారడం చాలాసంతోషంగా ఉందని తెలిపారు. ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్‌పేట రిజర్వాయర్ వరకు ఉన్న ప్రధాన కాలువ చెట్లతో, పూడికతో నిండి ఉండేదని అందువల్ల నవాబ్‌పేట వరకు నీరు వచ్చేది కాదని తెలిపారు. ఘనపూర్ నవాబ్ పేట ప్రధాన కాలువను మరమ్మత్తు చేసి సిసి లైనింగ్ వేసేందుకు 148కోట్లు మంజూరు తీసుకువచ్చి పనులు చేయించడం ద్వారానే నేడు నవాబ్ పేట నిండు కుండలా మారిందని తెలిపారు. మూడు నియోజకవర్గాలలోని లింగాల ఘనపూర్, దేవరుప్పుల, గుండాల మండలాలలో 43వేలఎకరాలకు ఈ నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారానే సాగు అందుతుందని తెలిపారు. ఈమూడు మండలాల రైతులకు ఒక్క పంటకు కాదు రెండు పంటలకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అందుకు ప్రణాళిక ప్రకారం నీటి విడుదల చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల ఉంటుందని, ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏత్తైన ప్రాంతానికి సాగు నీరు అందించేందుకు 2003లో నీటి పారుదల శాఖ మంత్రి గా దేవాదుల మొదటి దశ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఆనాడు దేవాదుల ను దేవతలకే సాధ్యం కాదని విమర్శించారని తెలిపారు. ఈనాడు దేవాదుల లేకపోతే జనగామ ప్రాంతం ఎడారిగా మారేదని వివరించారు. 2నుండి 3వేల కోట్లు ఖర్చు చేస్తే దేవాదుల ద్వారా 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని అన్నారు. గత ప్రభుత్వం దేవాదులను నిర్లక్ష్యం చేసిందని కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఈ పాలసీకి దేవాదుల సరిగ్గా సరిపోయిందని తెలిపారు. అందులో భాగంగానే దేవాదుల పెండింగ్ పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. తాజాగా దేవాదుల 3వ దశ ప్యాకేజీ 6 సవరించిన అంచనాలతో పాటు 1015కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఈ పనులను కూడా ఏడాదిలో పూర్తి చేసి 4నియోజకవర్గాల్లోని 68వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, దేవాదుల చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఈఈ, ఆర్డివో, తహసీల్దార్, ఎంపిడివో, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

భూపాలపల్లి జిల్లా : పలిమేల, గణపవరం
మహబూబాబాద్ జిల్లా : మరిపేడ, కురవి, పెద్దవంగర, దంతాలపల్లి
ములుగు : కన్నాయిగూడెం, వరంగల్ : నడిగూడ

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# మానసిక దివ్యాంగులతో కలిసి టీచర్స్ డే వేడుకల్లో పాల్గొన్న

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది**

**ఉపాధ్యాయుడికి లభించే గౌరవం మరెవరికీ దక్కదు**

**విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే**

**కేంద్ర ప్రభుత్వం మానసిక వికలాంగుల భద్రత కోసం ఐరిస్ కెమెరా టెక్నాలజీని అమలు చేయాలి**

**మానసిక దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**దివ్యాంగుల సేవలో ఉన్న టీచర్లకు చిరు సత్కారం ఎంపీ డా. కడియం కావ్య**

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు పాల్గొన్నారు. ముందుగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టీచర్స్ డే సందర్భంగా మానసిక దివ్యాంగా చిన్నారులు ఉపాధ్యాయుల వేషధారణలో అలరించారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించిన ఎంపి వారి ఆరోగ్యం, ఏం చదువుతున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి స్నేహపూర్వకంగా మెలిగిన ఎంపీ డాక్టర్ కావ్య గారి సహజ సాన్నిహిత్యం పిల్లల్లో మరింత ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని అన్నారు. ఉపాధ్యాయులు సమాజంలో అత్యంత గౌరవనీయమైన స్థానాన్ని కలిగి ఉంటారని, విద్యార్థి జీవితానికి మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు. ఒక ఉపాధ్యాయుడికి లభించే గౌరవం మరెవరికీ దక్కదు అని పేర్కొన్నారు. నేటి విద్యార్థులను రేపటి బావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ఉపాధ్యాయుల త్యాగం కృషి వల్లే సమాజంలో ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని పేర్కొన్నారు. మానసిక వికలాంగుల భద్రత కోసం ఐరిస్ కెమెరా టెక్నాలజీని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. మానసిక వికలాంగుల గుర్తింపు, భద్రత కోసం ఐరిస్ ఆధారిత బయోమెట్రిక్ సిస్టమ్ అమలుపై మరోసారి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అమలుకు కృషి చేస్తానని తెలియజేశారు. పండగ ఏదైనా దివ్యంగా చిన్నారులతో కలసి జరుపుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉంటుందని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సేవలో అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందిని ఎంపీ గారు చిరు సత్కారం చేసి ప్రోత్సహించారు. అదేవిధంగా మల్లికాంబ మనోవికాస కేంద్ర అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పద్మ, ఫౌండర్ రామ లీల, ఈసీ మెంబర్లు సదానందం, కళ్యాణ్, ప్రముఖ ఇన్ఫ్లుయెన్సర్ లోకేష్, టీచర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

**కిట్స్ వాకర్స్ అసోసియేషన్**

హసన్ పర్తి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త.



తరగతి గదులలో సమాజాన్ని నిర్మించే శిల్పులు ఉపాధ్యాయులని కిట్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగమల్ల సుధీర్ పేర్కొన్నాడు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వాకర్స్ లో ఉన్న ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావితరాల రాతలను తీర్చిదిద్దుతూ మెరుగైన సమాజాన్ని నిర్మించే గొప్ప పాత్రధారులుగా కొనియాడ పడుతున్నారని గుర్తు చేశాడు ఈ కార్యక్రమం కిట్స్ వాకర్స్ అధ్యక్షులు నాగమల్ల సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యతిధులు గా పావుశెట్టి శ్రీధర్ పలువురు ఉపాధ్యాయులను సన్మానించాడు. సన్మానం పొందిన వారిలో ఉపాధ్యాయులు గూడూరు లక్షీ ్మనారాయణ, పావుశెట్టి వెంకటేశం, మూరాల శంకర్ రావు, గంగినేని రవికుమార్, మాటేటి రవీందర్, అజ్మీరా గణేష్, బొక్క కిషన్, ఆకుల సదానందం, చెన్నూరి సత్యనారాయణ, కె. రాజేశ్వరరెడ్డి, పంగిడిపల్లి శ్రీనివాస్ లు ఉన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా 303 వాకర్స్ సంయుక్త కార్యదర్శి బొక్క కుమార్, ప్రధాన కార్యదర్శి గుండమీది విజయ్ మోహన్, మాజీ అధ్యక్షులు పుల్ల దుర్గారామ్, ముఖ్య సలహా దారులు బోడ యుగంధర్, చకిలం చంద్రశేఖర్, దూబల భాస్కర్, తి.మధుసూదన్ రెడ్డి, శివ, . వి. తిరుపతి, వల్లాల శ్రీకాంత్, . వి సాయికుమార్, వీసం తిరుపతి రెడ్డి, అనిల్ రెడ్డి లు పాల్గొన్నారు, అనంతరం ఉపాధ్యాయులకు సభ్యులందరు ఈ సందర్బంగా శుభాకాంక్షలు తెలిపారు.

# మాథర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని

**సేవాభావానికి మారుపేరుగా నిలిచిన మాథర్ థెరిసా నేటి తరానికి స్ఫూర్తిదాయకం**

కాజీపేట్ మండల్, ఫాతిమానగర్(ప్రభాత వార్త)



ప్రపంచానికి ప్రేమ, దయ, నిస్వార్థ సేవ అంటే ఏమిటో తన జీవితంతో చూపించిన మదర్ థెరిస్సా నేటి తరం స్ఫూర్తిదాయా కంగా తీసుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని. రాజేందర్ రెడ్డి అన్నారు. మాథర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా ఆయన ఫాతిమా నగర్ కూడలో వద్ద ఉన్న మాథర్ థెరిసా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాథర్ థెరిస్సా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, పేదలకు, అనాథలకు మాతృస్నేహాన్ని అందించిన మహత్తర వ్యక్తిత్వం. ఆమె సేవా దృక్పథం ఈ రోజున ప్రతి ఒక్కరికీ మార్గదర్శిగా నిలవాలి. యువతలో సేవా భావం పెంపొందించేందుకు ఆమె జీవితాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమాకాంత్, సాగరిక, డివిజన్ అధ్యక్షులు రమేష్, వరంగల్ డయాసిస్ పాలనాధికారి ఫాదర్ విజయపాల్, ఫాతిమా కతిద్రల్ చర్చ్ విచారణ గురువు ఫాదర్, కాసు. మరెడ్డి, విచారణ కమిటీ అధ్యక్షులు బొక్కా. దయాసాగర్, విగ్రహ కమిటీ కన్వీనర్ రాజ్ మోహన్ రావు, కూరపాటి వెంకట నారాయణ, సిద్ధిఖీ, తిరునహరి శేష తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కాలనీలో రోడ్డు నిర్మాణాలు పూర్తి చేస్తా

**ఎమ్మెల్యే.నాయిని.రాజేందర్ రెడ్డి**

కాజీపేట్ మండల్, (ప్రభాత వార్త)



శంకుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకు మధ్య కాల పరిమితి ఉండదు.. అందరి సహకారంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేస్తాం.. శంకుస్థాపన చేసిన నిర్ణీత కాలవ్యవధిలోనే ప్రారంభోత్సవం కూడా చేసుకుంటూ అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని. రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం రోజున వారు కాజీపేట లోని అంబేద్కర్ కాలనీలో సుమారు 90 లక్షలతో 61వ, 62వ, 63వ డివిజన్లకు సంబంధించిన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి చేపట్టిన 21 నెలల కాలంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వర్షాకాలంలో చాలా ప్రాంతాలు నీట మునిగే ప్రమాదం నుంచి కాపాడుకోగలిగామని అన్నారు. నియోజవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్ రెడ్డికి ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులకు సహకారం అందిస్తున్న ప్రజలకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ప్రధాన కాలనీలను అత్యవసర రోడ్లను నిర్మాణం చేపట్టుకొని గత పాలకుల ప్రభుత్వాల చేతుల్లో అభివృద్ధికి నోచుకుని చాలా కాలనీలను కూడా అభివృద్ధి చేసుకున్నమని తెలిపారు. అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడికి నివాళులర్పించిన జంగా.రాఘవరెడ్డి

కాజీపేట్ మండల్, (ప్రభాత వార్త)



టేకులగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్రా. రాజేందర్ అనారోగ్యంతో మృతిచెందగా వారి భౌతికయానికి, తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్, జంగా. రాఘవ రెడ్డి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న దాస్యం దంపతులు

సెప్టెంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, సతీమణి రేవతి భాస్కర్ తో శుక్రవారం రోజున వినాయక నిమజ్జన కార్యక్రమం లో పాల్గొన్నారు. బాలసముద్రంలో ని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలమంలో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక ప్రతిమను ఏర్పాటు చేశారు. 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు చేశారు. కాగా సీడ్ గణేష్ ప్రతిమను నిమజ్జనం చేశారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరు, భారతీయులు అందరు ఎంతో భక్తిశ్రద్ధలతో, విశ్వాసాలతో ఈ గణేష్ నవరాత్రులు నిర్వహించుకున్నారని అన్నారు. సకల జనులు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు.

# విద్యా రంగంలో ఆశించిన లక్ష్యాలు

**చేరుకోవాలంటే మంత కృషి అవసరం**

**శాసనమండలి డిప్యుటీ చైర్మన్ డా.**

**బండా ప్రకాష్**



ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 5 :

విద్యారంగంలో సమాజం ఆశించిన లక్ష్యాలను చేరుకోవాలంటే ఉపాధ్యా యులు మరింత కృషిచేయాలని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా. బండా ప్రకాష్ అన్నారు.పాఠశాల విద్యాశాఖ, హనుమకొండ జిల్లా గురుపూజోత్స వాన్ని పురస్క రించుకొని శుక్రవారం ఐడిఓసీ సమావేశ మందిరంలో ఖజిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల" కార్య క్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి. వాసంతి అధ్యక్షతన ఏర్పాటు చేసింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా.బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ప్రత్యేక ఆహ్వానితులుగా 49వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఏనుగుల మానస పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా.బండా ప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదులలో భోధనకే పరిమితం కాకుండా విద్యార్థులకుమెంటార్ లుగా వుండి ప్రోత్స హించాలన్నారు. విద్యార్థులలో వున్న ప్రతిభను బయటకు తేవాలన్నారు. రాజ్యాంగపరమైన పదవిలో తనలాంటి వారు నిలబడటానికి తనకు విద్యాబుద్ధులు గురువులే కారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్ లు ఏర్పాటుకు అన్ని విధాలా కృషి చేస్తానన్నారు. శాసనమండలిలో ఒక రోజంతా విద్యారంగంపై చర్చ పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేసానన్నారు. ఈ చర్చలో ముఖ్యమంత్రి నాలుగు గంటల సేపు పాల్గొన్నారన్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థపై ఉపాధ్యాయులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఉత్తమ టీచర్లు, ఆర్డినరీ టీచర్లంటూ ఉండరని అందరూ ఉత్తమ ఉపాధ్యాయులే అన్నారు. హనుమకొండ జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి తాను సంకల్పం తీసుకున్నానన్నారు. విద్యతోనే జీవితంలో మార్పు వస్తుందని, ఈ విషయంలో ఉపాధ్యాయాల పాత్ర మరువలే మన్నారు. దేశానికి కావల్సిన ఇంజనీర్లను, ఐఏఎస్, ఐపిఎను, సైంటిస్ట్ లను అందించిన ఘనత టీచర్లకే చెందుతుందన్నారు.జనాభా లెక్కలు, ఎన్నికలు వంటి రాజ్యాంగ విధులు ఉపాధ్యాయులు లేకుండా నిర్వహించడం అసాధ్యమన్నారు . ప్రతిఉపాధ్యాయుడు. విద్యార్థులను ఒక్కో విధంగా ప్రభావితం చేస్తా రన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు బడుగుల పిల్లలే అధికంగా వస్తారని వీరిలో ప్రతిభకు పదును పెట్టే బాధ్యత ఉపాధ్యాయలదే అన్నారు. తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు బాగావుంటెనే దేశం బాగుపడు తుందన్నారు. సామాజిక సమానత్వం గురించి విద్యార్థులకు టీచర్లు ఎక్కువగా బోధించాలన్నారు.జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతి మాట్లాడంటూ గత కొన్ని సంవత్స రాలుగా విద్యాశాఖలో ఎంతోమార్పు కన్పిస్తుందన్నారు. ఆ మార్పుకు అనుగుణంగా ఉపాధ్యా యులు తమను తాము మార్చుకోవాలన్నారు. విలువలతో కూడిన పౌరు లను తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయాల భుజస్కం దాలపై ఉందన్నారు. జిల్లాలో 45 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యనుప్రారంభించా మని సుమారు 500 మంది విద్యార్థులు చేరారన్నారు . దాంతో విద్యార్థులులేని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం వుందన్నారు. విద్యలో నాణ్యత పెంచుకోవాల్సి న అవసరముందన్నారు.నాస్ సర్వేలో మూడు తరగతుల్లో జిల్లా అత్యున్నత స్థాయిలో వుంచలన్నారు. జిల్లా కలెక్టర్ సహకారంతో విద్యారంగంలో జిల్లాలో మరింత ముందుకు వెళ్ళడానికి ప్రయాత్నం చేస్తునన్నారు. ఈ సంవత్సరం పాఠశాలల్లో ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి అంతర్జాతీయ కంటెంట్ ప్లాట్ ఫామ్ ల సహకారంతో జెఇఇ, నీట్ ప్రవేశ పరీక్షకు హాజరుకావడానికి విద్యార్థులకు బోధిస్తున్నామన్నారు ఈ కార్య క్రమంలో మైనార్టీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్ , 49 వ డివిజన్ కార్పోరేటర్ ఏనుగుల మానస, డిఐఓ ఎ. గోపాల్, హన్మకొండ ఎం.ఇ.ఓ నెహ్రూ నాయక్ లతో పాటు విద్యా శాఖధికారులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు,ఉత్తమ ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరకాలలో.. అస్తవ్యస్తంగా ట్రాఫిక్!!

**అవస్థలు పడుతున్న పట్టణ ప్రజలు..!!**

**ప్రమాదాల బారిన పడుతున్న ద్విచక్ర**

**వాహనదారులు..!!**

**బస్టాండ్ నుండి జయదియేటర్ వరకు**

**అడ్డదిడ్డంగా పార్కింగ్..!!**

**రాంగ్ రూట్ ర్యాష్ డ్రైవింగ్ తో మైనర్ల**

**త్రిబుల్ సవారి..!!**

**ఎదురుగా వస్తున్న వాహనాలకు**

**ఇబ్బందులు..!!**

**రోడ్డుపై ఎక్కడ కనిపించని పోలీసులు..**



(పరకాల ప్రభాత వార్త)

పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజు, రోజుకు పెరుగుతుంది. ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో వాహనాదారులు రాంగ్ రూట్లో ర్యాష్ డ్రైవింగ్, మైనర్లు త్రిబుల్ సవారి చేస్తూ ఎదుట వచ్చే వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వాహనాలు వీపరీతంగా పెరగడం ప్రధాన చౌరస్తాల్లో సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం తో ట్రాఫిక్ అస్తవ్యస్థంగా మారింది. చౌరస్తాల్లో సిగ్నల్ లేకపోవడం, కనీసం పోలీసులు కూడ ఉండకపోవడంతో నాలుగు వైపుల నుండి వచ్చే వాహనాలు ఎదురేదురుగా కొన్ని సందర్భాల్లో డికొన్న సంఘటనలు కూడ ఉన్నాయి. ముఖ్యంగా ఆర్టిసి బస్టాండు ఎదురుగా సాయంత్రం అయిదంటే వాహనాలు రోడ్డుపైనే అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుండడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండు ఎదురుగా చాయ్ హోటళ్లు, బెకరీలు అంతే కాకుండా మద్యం దుకాణం పక్కనే పర్మిట్ రూం ఉండడంతో కార్లు, ఆటోలు రోడ్లపైనే నిలుపుతుండడంతో ద్విచక్ర వాహనదారులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టిసి బస్సులు బస్టాండు నుండి బయటకు వచ్చే సమయంలో రోడ్డు ఉన్న కార్ల వల్ల ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఫుట్ ఫాత్ లను వ్యాపారులు, తోపుడు బండ్ల వారు ఆక్రమించడంతో వాహనాలు పెట్టుకునేందుకు స్థలం లేక రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా ఆటోవాలాలు ఇష్టారాజ్యాంగా రోడ్లపై నిలుపుతున్నారు. ఇదేమని ఎవరైన అడిగితే కయ్యానికి కాలు దువ్వుతున్నారు. బస్టాండు నుండి పాత ఏటీఎం వరకు ట్రాఫిక్ సమస్య జఠిలమవుతుంది. అసలే పట్టణంలో సిగ్నల్ వ్యవస్థ లేదు. కనీసం ట్రాఫిక్ ఉన్న రద్దీగా చౌరస్తాలోనైన పోలీసులు ఉంటే సమస్య కాస్తా అయినా తగ్గే అవకాశం ఉందని పట్టణ వాసులు కోరుతున్నారు. ప్రదాన చౌరస్తాల్లో సాయంత్రం వేళ్ళలో పోలీసులను ఏర్పాటు చేసి రోడ్డుపై వాహనాలు నిలపకుండా చూడాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు. బస్టాండులో నుండి వివిద ప్రాంతాల నుండి వచ్చేవారు. వివిధ పనుల నిమిత్తం మార్కెట్ కు వెళ్లే పాదచారలు బస్టాండు దగ్గర రోడ్డు దాటాలంటే ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో ట్రాఫిక్ ను నియంత్రిచడంలో స్థానిక పోలీసులు విఫలమవుతున్నారన్న ఆరోపణలు వెలువెత్తున్నాయి. ప్రధాన చౌరస్తాలో నైనా పోలీసులు కనిపించకపోవడంతో వాహనదారులుఇష్టారాజ్యాంగా వెళుతున్నారు. మైనర్లు సైతం రాంగ్ రూట్ లో ర్యాష్ డ్రైవింగ్ చేస్తు ఎదురుగా వస్తున్న వాహనదారులను భయాందోళనకు గురి చేస్తున్నారు. యూ టర్న్ తీసుకునే దగ్గర కూడ వాహనాలు నిలుపుతుండడంతో ఒక్కో సారి ట్రాఫిక్ జామ్ అవుతుంది. బస్టాండు దగ్గర ప్రయివేటు వాహనదారులు ప్యాసింజర్ లను ఎక్కించుకునేందుకు రోడ్డుపైనే వాహనాలు నిలుపుతున్నారు. ఇది పోలీసులు గమినిస్తున్న వారి జోలికి పోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇష్టానుసారంగా వాహనాలు నిలపడం, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ తో సామాన్య ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన పోలీస్ ఉన్నతాదికారులు స్పందించి బస్టాండు ప్రాంతంలో, జయ థియేటర్ రోడ్డులో పోలీసులను ఎర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్య నియంత్రణ అవుతుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పరకాల పట్టణ ట్రాఫిక్ సమస్యపై పోలీసులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూద్దాం..?

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల సెప్టెంబర్ 5 (ప్రభాత వార్త)



నడికూడ మండలం రామకృష్ణాపురం గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన సింగిరెడ్డి ఇంద్ర,యార సంధ్యారాణి,ఎరుకల రాజు కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి శుక్రవారం రోజున పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ కార్యకర్తలు ఎరుకల కృష్ణమూర్తి,ఎరుకల శ్రీనివాస్,పెండ్లి సాయి లను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురువులను సన్మానించిన మాజీ సర్పంచ్

పరకాల సెప్టెంబర్ 5 (ప్రభాత వార్త)

ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకుని పరకాల మండలంలోని లక్ష్మీ మ్మపురం గ్రామ మాజీ సర్పంచ్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ తన గురువులు ఆముదాలపల్లి తిరుపతి, దండ్రే దశరథంల ఆశీర్వాదం తీసుకొని ఘనంగా సన్మానించారు. అనంతరం మల్లేశం గౌడ్ మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించే వారే గురువులు అని తెలిపారు.జీవితంలో గురువును మించిన దైవం ఉండదని అలాంటి శిష్యులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడు గురువుకు ఎన్నో కోట్ల ఆస్తులను కూడగట్టుకున్న వారవుతారన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పద్మశాలి పరపతి సంఘాల సమావేశం గోడపత్రిక ఆవిష్కరణ

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జిల్లా మరియు పట్టణ పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికార్ల సమావేశం తేదీ :7 సెప్టెంబర్ 2025, ఆదివారం ఉ:9.30తిలీ కు ఏర్పాటు చేసిన సమావేశమునకు, ప్రతి పరపతి సంఘం నుండి అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు మీటింగ్ కు హాజరై విజయవంతం చేయాలని ఈరోజు గోడపత్రిక /పోస్టర్ విడుదల చేయడం జరిగింది . తేదీ:7 92025 ,ఆదివారం రోజు పరపతి సంఘముల ప్రతినిధుల సమావేశమునకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ గారు ,శ్రీ వేముల నాగరాజు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మరియు ప్రముఖ జర్నలిస్ట్ శ్రీ గడ్డం కేశవ మూర్తి గారు హాజరవుతున్నారు. ఈ సమావేశము ముఖ్య ఉద్దేశం ,పద్మశాలి కుల సంఘముల తరఫున నడుస్తున్న పరపతి సంఘాలను ఐక్యత చేసి దీని ద్వారా పద్మశాలి సామాజిక కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు , పద్మశాలి సమాజానికి కావలసిన కమ్యూనిటీ హాళ్లు, మార్కండేయ గుళ్ళు, శ్మశానవాటిక సౌకర్యాలు కల్పన, పద్మశాలి సంస్కృతి సంబంధించిన మార్కండేయ జయంతి ,శ్రీ కొండ లక్ష మ్రణ్ బాపూజీ జయంతి ,కార్తీకమాస వన భోజన కార్యక్రమాలు పెద్ద ఎత్తున జిల్లాలో చేయుటకు గాను ఈ సంఘ సభ్యుల మధ్యన, ఐక్యత సాధించవలసిన అవసరం ఉంది . ఈ పరపతి సంఘాల ఐక్యవేదిక సమావేశమును ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఈ సమావేశంలో ఒక ఎజెండా ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లడానికి నిర్ణయించుకోవడం జరుగుతుంది. ఈ గోడ పత్రిక విడుదల చేసిన కార్యక్రమంలో మార్కండేయ సేవా సంఘం కేఎల్ రెడ్డి కాలనీ నుండి వైద్యం రాజగోపాల్ అధ్యక్షులు, గైని సత్యనారాయణ కార్యదర్శి, చక్రపాణి, సుధాకర్, మడికొండ పరపతి సంఘం నుండి కామని మల్లేశం అధ్యక్షులు,ప్రకాష్ జాయింట్ సెక్రటరీ, శివ మార్కండేయ సంఘం నుండి సప్త ఋషి సూర్యకిరణ్,అశోక్ .మార్కండేయ సంఘం పద్మనగర్ నుండి గజ్జల అమరేందర్ కార్యదర్శి బత్తుల సూర్యనారాయణ మార్కండేయ పద్మశాలి కొత్తూరు సంఘం నుండి బింగి లక్ష్మీ మ్రనారాయణ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.